THE ANDHRA PATRIKA-MADRAS.

అమ్మకముపకు సిద్ధముగా ఉన్నవి
అలెగ్జాండర్ డ్యూమా రచించిన
కౌంట్ ఆఫ్ మాంట్ క్రిస్టో
(మొదటి, రెండవ భాగములు)
అనువాదం : నూరంపూడి సీతారాం.
ఒక్కొక్క భాగము వెల 3-8-0
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

ఆంధ్రపత్రిక

318253

సిద్ధముగానున్నవి ! సిద్ధముగానున్నవి !
రా జూ - పే దా
(మార్క్ ట్వేన్) వెల రు. 2-0-0
అనువాదం : నండూరి రామమోహనరావు.
ఆంధ్ర గ్రంథమాల, పోస్టు బాక్సు 212, మద్రాసు-1.

Regd. No. M, 1118 సంపుటం 39. సంచిక 92 FOUNDER : DESODHARAKA K. NAGESWARA RAO. బుధవారం 2-7-1952 వెల 1 అణా. హాలీ 0-1-2.

"సందికొండ విషయమై కేంద్రం ఒక నిర్ణయానికి రాలేదు"

పార్లమెంటులో ప్లానింగ్ మంత్రి శ్రీ నందా ప్రకటన

కృష్ణా-పెన్నార్ ప్రాజెక్టే కావాలని మద్రాసు ప్రభుత్వ పట్టుదల

ఖోస్లాకమిటీ నివేదిక పూర్తి అవుతున్నట్లు పార్లమెంటులో నందా ప్రకటన

(స్వ. కీ. యి. విలేఖరి)

న్యూఢిల్లీ, జూన్ 30; సందికొండ ప్రాజెక్టు విషయమై కేంద్రప్రభుత్వం ఇంకా ఎట్టినిర్ణయమూ తీసుకోలేదని, అది సాంకేతిక నిపుణుల సంఘంయొక్క విచారణలో ఉన్నదని, దాని నిర్మాణావసరాన్ని హైదరాబాదు ప్రభుత్వమూ, అనేక ఇతరసంస్థలుప్రభుత్వదృష్టికి తెచ్చినమాట వాస్తవమేనని ప్లానింగ్‌మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా నేడు పార్లమెంటులో శ్రీ చావలమడుగు రామయ్యచౌదరి (నరసరావుపేట) ప్రశ్నకు సమాధాన మిచ్చారు.

శ్రీరామయ్యచౌదరి, సాంకేతిక సంఘ నివేదిక ఎప్పుడు ప్రకటింపబడుతుందని అడిగారు.

శ్రీనందా: నివేదిక రచన పూర్తి అవుతోంది.

శ్రీరామయ్యచౌదరి: మద్రాస్ చీఫ్ ఇంజనీర్ శ్రీ వెంకటాచారి, ఢిల్లీ రావటానికి కారణమేమిటి?

శ్రీనందా: మేము ఆయనను ఈవిషయమై ఆహ్వానించలేదు.

డా॥ కైసూర్యు: మద్రాసు ప్రభుత్వం కృష్ణా-పెన్నారు పనే నిర్మించాలని కోరుతోందట నిజమా?

శ్రీనందా. నిజమే. కాని సాంకేతికసంఘం అందరు చెప్పేది ఆలకించి తమ నిర్ణయాలకు వస్తుంది.

శ్రీ బి. యస్. మూర్తి:- హైదరాబాదు ప్రభుత్వం త్వరగా సందికొండ నిర్మాణానికి పూనుకోవాలనిరోరినదా?

శ్రీనందా: నేను ముందేచెప్పాను - అనేకులు వివిధ ప్రాజెక్టుల విషయమై తమతమ అభిప్రాయాలను తెల్పారని సాంకేతికసంఘం ఏది మంచి ప్రాజెక్టో నిర్ణయిస్తుంది.

శ్రీమూర్తి: సందికొండ ప్రాజెక్టువిషయమై పరిశీలన జరిగిందా?

శ్రీనందా: అది నివేదిక తర్వాత రావలసిన సమస్య.

శ్రీఈశ్వరరెడ్డి: సందికొండప్రాజెక్టు ప్రస్తుతం దేశంలో నిర్మింపతలపెట్టిన ప్రాజెక్టు లన్నింటిలో సాంకేతికంగానూ ఆర్థిక విషయంలోనూ చాలా మంచిదని ప్రభుత్వం నమ్ముతున్నదా?

శ్రీనందా: అదేవిషయం సాంకేతిక సంఘం పరిశీలిస్తున్నది.

శ్రీమూర్తి: సందికొండ విషయమై హైదరాబాదు ప్రభుత్వంతో సంప్రదింపులు జరపటానికి మద్రాసు ప్రభుత్వం నిరాకరించిందా?

శ్రీనందా : సంప్రదింపుల కాలం దాటిపోయింది. ఇప్పుడు అందరూ సాంకేతిక సంఘానికే చెప్పుకోవాలి.

ఇనుము, ఉక్కు, సిమెంటు

దేశంలో వ్యవసాయావసరాలను తదితర అవసరాలను తీర్చేటందుకు పరిపడా ఉక్కు, ఇనుము ఉత్పత్తికావటం [illegible] ప్రశ్నకు పరిశ్రమలమంత్రి శ్రీ టి. కృష్ణమాచారి సమాధానమిస్తూ ఈక్రింది లెక్క లిచ్చారు:

	వరుసకు కావలసి	ఉత్పత్తి	దిగుమతి
ఇనుము	600000	287000	0 టన్
ఉక్కు	2840000	1073600	190800 టన్
సిమెంటు	4000000	3195000	0 టన్

ప్రభుత్వం ఈ పరిశ్రమలకు తోడ్పడాలనుకుంటున్నది. కొత్త పారిశ్రామిక కేంద్రాల నిర్మాణంకూడా ఆలోచనలో ఉంది.

బియ్యం రవాణా

రైల్వే అధికారి ప్రకటన

మద్రాసు, జూలై 1 దక్షిణరైల్వే పబ్లిక్ రిలేషన్సు ఆఫీసరు ఇల్లా తెలుపుతున్నారు -జూన్ 20 నుంచి 29 వరకు 481 పెద్దలైను వాగన్లు 192 చిన్నలైను వాగన్లునిండాను సర్కార్లకోటియ్యం వరుకు మద్రాసుకు, ఇతర ప్రాంతాలకు పంపుటకు నింపబడినవని మద్రాసు ప్రాంతాలకు ప్రయిటేటు వర్తకులు ఎక్కించిన 147 వాగన్ల సరుకులో 129 పెద్దలైను వాగన్లు అక్కడనే దిగుమతి అయినవి.

విశ్వాస తీర్మానానికి కృషిక్ పార్టీ అనుకూలంగా వోటు చేస్తుంది

అసెంబ్లీపార్టీనాయకుడు తిమ్మారెడ్డిగారిప్రకటన

మద్రాసు, జులై 1: "ప్రస్తుతం అసెంబ్లీలో చర్చింపబడుతున్న విశ్వాస తీర్మానంపై తటస్థంగా ఉండాలనేమా పార్టీవారు భావించారు. కాని నేడేర్పడిన పరిస్థితుల దృష్ట్యా తీర్మానాన్ని బలపరచడం అవసరమని అనుకుంటున్నాం. ఈ విషయమై రేపు ఒక నిర్ణయానికి రాగల" అని అసెంబ్లీలోని కృషికార్ లోక్ పార్టీ నాయకుడు పి. తిమ్మారెడ్డిగారు ఆంధ్రపత్రిక విలేఖరితో అన్నారు.

తిమ్మారెడ్డిగారింకా ఇలా చెప్పారు: "పరిపాలనలోని చిక్కులు గమనించి, కొందరు నైతికవాదుల తప్పు, ప్రజలు అధికారులుకూడా మద్య నిషేధాన్ని రద్దు చేయాలని కోరుతున్నారు దేశంలోనిపరిస్థితులుకూడా మద్యనిషేధం రద్దుకు అనుకూలంగా వున్నవి. రాజాగోపాలాచారిగారు మద్య నిషేధరద్దును తమలో విశ్వాసప్రకటనలో ముడిపెట్టక ప్రజాభిప్రాయాన్ని గమనించి మద్యనిషేధాన్ని రద్దు చేయాలని కోరుతున్నాను.

"రైతులపై కొత్తపన్నులు వేయడంకంటే బస్సుఛార్జీలను పెలం చేయడంవల్ల, అమ్మకాలపన్నును ఖచ్చితంగా వసూలు చేయడంవల్ల బడ్జెటులోటును సులభంగా భర్తీ చేయవచ్చును."

సోషలిస్టుపార్టీ నిర్ణయం

మదరాసు, జూన్ 18: లెజిస్లేచర్ సోషలిస్టుపార్టీ డా॥ కె. బి. మీనన్ అధ్యక్షతన సమావేశమై రాజాజీ మంత్రివర్గంపై విశ్వాస ప్రకటన తీర్మానమును ప్రతిఘటించాలని నిశ్చయించారు.

అసెంబ్లీ ఉపన్యాసాలు

మదరాసు, జూన్ 30. ఏ భాషలో మాట్లాడదలచిందీ తెలుపవలసిందిగ కోరుతూ తాము జారీచేసిన సర్క్యులరుకు 166 సరు సమాధానం పంపారనీ అందులో 52 ఇంగ్లీషులో 61 మంది తమిళంలో ఒకరు కన్నడంలో 39 సరు తెలుగులో 11 సరు మళయాలంలో ఒకరు కన్నడం, తెలుగులో నురొకరు తమిళం తెలుగులో మాట్లాడెదమని తెలియజేశారని నేడు అసెంబ్లీలో స్పీకరు ప్రకటించారు. మిగతా వారినికూడ వెంటనే సమాధానం పంపగోరారు.

జాల్‌బహదూర్ స్థానంలో కొత్త కాంగ్రెసు కార్యదర్శి?

న్యూఢిల్లీ, జులై 1: కాంగ్రెసు కార్యదర్శి జాల్‌బహదూర్ శాస్త్రిగారి స్థానంలో పార్లమెంటుసభ్యుడూ మాజీ సౌరాష్ట్రమంత్రీ అయిన బలవంతరాయ్ మెహతాగారు నియమింపబడతారని తెలుస్తున్నది. రెండవ కార్యదర్శిని దక్షిణాది ప్రతినిధుల నుంచి నియమించే విషయంకూడా ఆలోచింపబడుతున్నది. (స్వ. వి.)

'ఆర్థిక, సాంఘికసమత్వసాధనకు వీలుగా భూమిపంపకం జరగాలి'

పార్లమెంట్ కాంగ్రెస్ పక్ష ఉపసంఘ సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 30: సమాజంలోవున్న ఆర్థిక తారతమ్యాలను తొలగించి, యావన్మందికీ సంతృప్తికరమైన జీవనోపాధి కల్పించే నిమిత్తం, భూమిని ప్రజలందరికీ న్యాయంగా తిరిగి పంపణీచేయటం అవసరం అని, పార్లమెంటులోని కాంగ్రెసుపార్టీ తాలూకు ప్లానింగు స్టాండింగు కమిటీ అభిప్రాయపడుతున్నది.

పెద్ద రైతుల వద్దనుంచి వీలైనంత భూమిని వశపరుచుకొని పేదవారికి దానిని పంచిపెట్టాలి. అయితే, మొదట్లో ఈ పంపకం జరిగేటప్పుడే సహకార వ్యవసాయపద్ధతి ప్రవేశపెట్టడం అంతి మంచిదికాదని కమిటీ హెచ్చరిక చేసింది. రైతులకు నూందు విడివిడిగా ఎకరపేరిట జారీకి పట్టాలు మంజూరుచేయాలి. ఆ తర్వాత వ్యవసాయపుపనులలో రైతుల మధ్య పరస్పర సహకారం అభివృద్ధి అయేటు చూడడానికిప్రభుత్వంతానుచేయగల్గిన ప్రయత్నాలన్నీ క్రమేణ చేసుకురావాలి; అంతేగాని ముందునుంచే బలవంతంగా సహకార వ్యవసాయ పద్ధతి ప్రవేశపెట్టటం శ్రేయస్కరం కాదు. ప్రభుత్వం యొక్క భూమి విధానం గురించి జనపదాభివృద్ధి పథకాలను రించి, చర్చించడానికి ఈ కమిటీవారు ఇటీవల అనేకరోజులపాటు వరసగా సమావేశాలు జరిపారు. ఈ సమావేశాలకు కొన్నిటికి ప్లానింగు శాఖామంత్రి గుల్జార్ లాల్ నంద, ప్లానింగు కమిషన్ సభ్యులు ఆర్. కె. పటేలుగారలు కూడా హాజరైనారు.

ప్రభుత్వం ఈక్రింద జెప్పిన తరగతులకు చెందిన భూమిని పేదవారికి పంపకం చేయాలని కమిటీ సూచించింది.-

ఒకటి, ప్రభుత్వ సహాయంతో క్రొత్తగా సాగుక్రిందకు తేబడినభూమి. రెండు, బీడుపెట్టబడివున్న పొలాలు. మూడు, రైతుకు వుండివలసిన భూమి యొక్క గరిష్ఠ ప్రమాణం, దాని పరాన్ని బట్టి, 50 మొదలు 100 ఎకరాలుగా నిర్ణయించాలి.

అంతకు పైబడివున్న భూమినంతా ప్రభుత్వం స్వాధీనపరుచుకొని పేదవారికి పంపిణీచెయ్యాలి. పోతే యీ పంపకం తాలూజరగాలి అంటే, మెట్టసేల అయితే తలకు 10 ఎకరాల చొప్పున పల్లపు సేల అయితే అయిదు ఎకరాలచొప్పున పంపిణీ చెయ్యాలి. రైతులకు విరివిగా తక్కువ బుణాలు ఇంకా యితర ఆర్థికసహాయమూ మంజూరు చెయ్యాలి గ్రామీణులు తమంత తాము సహకార వ్యవసాయ సంస్థలు ఏర్పాటుచేసుకొనేటట్టు చూడాలి. ఈ విధంగా సహకార వ్యవసాయ సంస్థలు నెలకొల్పబడివున్న గ్రామాలకు ప్రభుత్వం తక్కినప్రాంతాలకు కన్న ఎక్కువ సహాయం చేయాలి.

భూమి పంపకం జపానులోవలె లాండ్ కమిషనుల ద్వారా జరిపితే మేలు. ఈ కమిషనులకు సభ్యులుప్రజా

(2 వ పేజీ చూడుడు)

ప్రస్తుతపద్ధతిలో కంట్రోళ్లుప్రజలకు నష్టదాయకం

కేంద్ర ఆహార మంత్రి కీద్వాయ్ వివరణ

న్యూఢిల్లీ, జులై 1: "దేశ ఆర్థిక వ్యవస్థకు కంట్రోళ్లు అవసరమేనని నేను నమ్ముతున్నాను. అయితే గడచిన కొద్ది సం॥ ల నుంచీ దేశంలో ఉన్న కంట్రోళ్లు ప్రజలకు హానికరమైనవి కావు. ఆ కంట్రోళ్లు వస్తువుల ధరలు చాలా ఎక్కువగావున్న సమయంలో ప్రవేశపెట్టబడినవి. ఇవ్వడు బ్లాక్ మార్కెట్ ధరలే చాలాతోట్ట రేషన్ సాధు ధరలకన్నా తక్కువగా ఉన్నవి. రేషనింగు, కంట్రోలు అన్నవే ఆహారధరలు నూటికి 20 మొదలు 40 వంతులవరకూ పెరగటానికి కారణం. ప్రజలకు నష్టదాయకమయిన ప్రస్తుత పద్ధతి కంట్రోళ్లను రద్దు చేయాలని నేను కోరుతున్నాను" అని కేంద్ర ఆహారమంత్రి రఫీ అహమ్మద్ కిద్వాయ్ నేడు పార్లమెంటులో ప్రకటించారు.

పార్లమెంటులో రెండు రోజుల పాటు ఆహార సమస్యపై జరిగిన చర్చలకు సమాధానమిస్తూ ఈయన ఈ వైఖరిని వెల్లడించారు. చర్చకు ఈయన జవాబిచ్చినమీదట రైల్వేబాధ్యత డిమాండ్లను పార్లమెంటు ఆమోదించింది.

ఆహారమంత్రి తన జవాబులో ఇంకా ఈ కింది అంశాలనుకూడా వెల్లడించారు.

"రేషనింగుపుల్లో ధరలకన్నా బ్లాక్ మార్కెట్ ధరలే చాలాగా ఉన్నందువల్ల కంట్రోళ్లను తీసివేశారు. అయితే వ్యాపారం, సప్లయిల యాపత్తూ వ్యాపారస్తుల చేతిలో కి పోతే ధరలు మళ్ళీ పెరుగుతవని ప్రభుత్వం గుర్తించినందువల్ల, ధాన్య సేకరణ సిబ్బందిని మాత్రం అట్టి పెట్టింది చౌకధరల దుకాణాలను తెరవాలంటే ప్రభుత్వందగ్గర బాలా నిలవఉండాలి.

వ్యాపారస్తులపై అదుపు

ప్రైవేటు వ్యాపారస్తులు కంట్రోళ్ల రద్దును దుర్వినియోగ పరచకుండా అదుపులో ఉంచటానికి అనేకచర్యలు తీసుకుంటున్నది. అందులో ముఖ్యమైనవి ఇవి (1) జోకు, చిల్లరధాన్య వర్తకుల రిజిస్ట్రేషన్ (2) ఎక్కడయినా ధరలు పెరిగేటట్లయితే వ్యాపారస్తులదగ్గిరి సరుకును స్వాధీనం చేసుకుని చౌకధరలకు అమ్మంచే అధికారాన్ని ప్రభుత్వానికి ఇవ్వటం.

ఈ పథకం పరిగా పాగితే మేము ప్రతిపాదించిన కంట్రోళ్లరద్దు జయప్రదం కాకతప్పదు.

ఈ రద్దు అసలు అన్ని కంట్రోళ్లనూ రద్దు చేయాలన్న స్థూలవిధానాన్ని సూచిస్తున్నదనే ఉద్దేశంతో కొందరు దీనిని సమర్థించారు. అదే ఉద్దేశంతో ఇతరులు కొందరు సమర్థించారు. ఆర్థిక వ్యవస్థ పరయిన కట్టడితో ఉండాలనే నేను నమ్ముతున్నాను. అయితే ప్రస్తుతం ఉన్నవి మాత్రం మనకు ఉపయోగకరంగాలేవు"

సవరణలన్నీ తోసివేయబడినవి.

"దిగుమతి చేయబడ్డ గోధుమలతో ఇప్పుడు నిలవ ఏర్పాటు చేయబడుతున్నది. 1952 మార్చి 31 నాటికి కేంద్రందగ్గర 34, వేల టన్నుల ఆహార ధాన్యాలు, రాష్ట్రాల దగ్గర 28,94,000 టన్నులు నిలవ ఉన్నవి." అని ఆహార మంత్రి కిద్వాయ్ నేడు పార్లమెంటులో ఒక ప్రశ్నకు జవాబిస్తూ వెల్లడించారు.

దేశంలో ఆహార పరిస్థితినిగురించి ఆయన ఈక్రింది అంశాలు తెలియజేశారు.

"1952 జూన్ 10 వ తేదీ వరకూ అమెరికానుంచి మొత్తం 18,05,500 టన్నుల గోధుమలు దిగుమతి అయినవి.

దేశంలో కాటాన్యూటరీ (సరుకు సప్లయి ప్రభుత్వం పూచీపడే పద్ధతి) రేషనింగు అమలు జరిగే పట్టణాలు 302, పల్లెటూరి సప్లయి రేషనింగు ప్రాంతాలు 1202 అని తెలుస్తున్నది. మొదటి తరగతి పట్టణాల్లో సగటున నగరానికి 107281 రేషను కార్డులు, రెండవ తరగతిలో సగటున 24,295 కార్డులూ ఉన్నవి.

ప్రభుత్వం ఆహారాన్ని పంపిణీచేసే గ్రామాలు 1,56,459 ఉన్నవి. గ్రామానికి సగటున 346 కార్డులు ఉన్నవి.

చంద్రనగర్‌పై రిపబ్లిక్ అధ్యక్షుని అధ్వర్యం

పురపాలక సంఘస్థానే ప్రత్యేకోద్యోగి

న్యూఢిల్లీ, జూన్ 30: దత్తతా పంథియూలమున జూన్ 9 నుండి భారత దేశంలో కలిసిపోయిన చంద్రనగర్‌ను రిపబ్లిక్ అధ్యక్షులు, పట్టణ పరిపాలకుని సలహాతో పరిపాలిస్తారని నేడు ప్రకటన వెలువడింది. నాలుగు చదరపు మైళ్ల వైశాల్యము, 49,211 జనాభాకల ఈ పట్టణము రాజ్యాంగ విధానం, 9 వ భాగమునందలి సూత్రములకు లోబడి, అండమాన్ నికోబార్ ద్వీపములవలె పరిపాలించ బడుతుంది. ఫ్రెంచి పౌరసత్వమును వాంఛించేవారుతప్ప తక్కిన వారందరు భారత పౌరులవుతారు. ఈ పట్టణానికిఫారిక్ జూరిస్డిక్షన్ ఆక్టు వర్తించదు. మునిసిపల్ కౌన్సిలు పరిపాలనాసంఘం స్థానే కేంద్రప్రభుత్వం ఒక పరిపాలకుని, ఆ పరిపాలకుని సలహాయిచ్చే సంఘాన్ని నియమిస్తుంది. ఈ సలహాసంఘంలో 5 గురికి మించి సభ్యులు వుండరు. కేంద్రప్రభుత్వం యితర రేఖాచిత్రములు చేసేవరకు చంద్రనగరులోని న్యాయస్థానాలు, మేజిస్ట్రేటులు ఇతర అధికారులు తమ తమ పీఠములను నిర్వర్తిస్తూ వుంటారు. చంద్రనగర్ ఆర్థికవ్యవస్థ భారతదేశ వ్యవస్థలో లీనమైపోతుంది. కూర్పులేకర్దు జరిగేవరకు ప్రస్తుత చట్టాలు, ప్రస్తుత పన్నులు అమలు పర్తిస్తూవుంటవి. క్రొత్త వోటర్ల పట్టికలు తయారుకాగానే మునిసిపల్ ఎన్నికలు జరుపుతారు. ప్రజలతో ఆలోచించి పట్టణాన్ని పరిపాలిస్తామని నేడిన వాగ్దానాన్ని భారతప్రభుత్వం తూచా తప్పకుండా అనుసరిస్తుంది.

1949 సం॥ జూన్‌లో జరిగిన జనభాగ్య నిర్ధారణ ననుసరించి ఫ్రెంచి ప్రభుత్వం చంద్ర నగర్‌ను భారత దేశానికి దఖలు పరిచిందని 1950 ఫిబ్రవరి 2న భారత ప్రభుత్వం వాస్తవంగా అధికారం స్వీకరించిందని పాఠకులకు తెలిసివున్నది. తరువాత చంద్రనగరును భారత దేశానికి దత్తంచేసే సంధిపై 1951 సం॥ ఫిబ్రవరి 2 న సంతకాలు జరిగాయి. ఈ సంధిని ఉభయ ప్రభుత్వాలు ధృవపరిశారాయి. ఈ సంధిననుసరించి ఫ్రెంచి పౌరసత్వాన్ని వాంఛించే వారు తమ ఆస్తులను చంద్రనగరునుండి తీసుకొని పోవచ్చును. ప్రజల వాంఛలననుసరించి ఫ్రెంచి విద్యాసంబంధము రక్షిస్తామనికూడా భారత ప్రభుత్వంవారు ఈ సంధి ముఖతను వాగ్దానం చేశారు.

భారత ప్రభుత్వంవారు శ్రీ ఎస్. బి. సేను చంద్రనగర్ పరిపాలకుడు, పోలీసు ఇన్ స్పెక్టరు జనరలుగా నియమించారు. శ్రీ బి. సి. సేన్ పోలీసు సూపరింటెండెంటుగా నియమిత్రులైశారు.

తపాలా బిళ్లలపై భారతకవుల చిత్రపటాలు

న్యూఢిల్లీ, జూన్ 30 ప్రఖ్యాత భారత కవిపుంగవుల చిత్రపటముతల కొత్త తపాలా బిళ్లలను తపాలా, తంతి శాఖవారు జారీ చేస్తారని తెలుస్తున్నది. తపాలా బిళ్లలపై కబీర్, తులసీదాస్, మీరాబాయి, సూర్‌దాస్, గారిదీ లాగూర్‌గారల బొమ్మలు వుంటాయి ఫోటోగ్రావర్ పద్ధతిని ఈ స్టాంపులను ముద్రించడం భారత దేశంలో యిదే మొదలు, అభివృద్ధి పొందిన యితర దేశాల్లో ఈ పద్ధతి ననుసరించి స్టాంపులను ముద్రించడం సామాన్యమే.

తిరువాన్కూర్, మధ్యభారత్ సంస్థానాల ఆర్థిక వ్యవహారాలు

రిజర్వుబ్యాంకుతో ప్రత్యేక ఒడంబడిక

బొంబాయి, జూన్ 30. మధ్యభారత్, తిరువాన్కూర్ కొచ్చిన్ అనే ఈ రెండు "బి"తరగతి రాష్ట్రాల ప్రభుత్వాల తరఫున బ్యాంకింగ్ వ్యవహారాలను నిర్వహించే బాధ్యతను జులై 1 వ తేదీ నుంచి రిజర్వుబ్యాంకు వారు అప్పగింత చేసుకుంటారు.

ఈ విషయమై రిజర్వుబ్యాంకుకు మధ్యభారత్ తిరువాన్కూర్ కొచ్చిన్ ప్రభుత్వాలకు ఈ నెల లిఖితపూర్వకంగా ఒడంబడికలు జరిగాయి.

దేశంలోని వివిధ రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థలను సమీకరించి సమన్వయపరచాలని భారతప్రభుత్వం లోగడ నిర్ణయించివుంది. "ఏ" తరగతి రాష్ట్రాలలో ఆయా ప్రభుత్వాల తరఫున బ్యాంకింగు వ్యవహారాలను మొదట్నుంచీ రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా వారే నిర్వహిస్తున్నారు ఇప్పుడు ఈ పద్ధతి క్రమేణ బి తరగతి రాష్ట్రాలలో కూడా ప్రవేశపెట్టబడుతున్నది.

మధ్యభారత్, తిరువాన్కూర్ కొచ్చిన్ రాష్ట్రాలలో రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియావారు ఈ నెల చేసుకున్న ఒడంబడికవల్ల ఈ ఆర్థిక సమీకరణ కార్యక్రమం మరొక అడుగు ముందుకు వేసినట్లయింది. ఇదేవిధంగా ఇతర బి తరగతి రాష్ట్రాలలో కూడా ఒడంబడికలు కుదుర్చుకోవడానికి రిజర్వుబ్యాంకువారు రాయబారాలు జరుపుతున్నారు.

ఈపై జెప్పిన రెండు రాష్ట్రాలలోను పరిణామదశలో బ్యాంకింగు వ్యవహారాలు నిర్విఘ్నంగా జరగడంకుగాను రిజర్వు బ్యాంకువారు కొన్ని నడమంత్రపు ఏర్పాట్లు చేశారు. అని ఏమిటంటే, తిరువాన్కూర్ కొచ్చిన్‌లో 8 సంవత్సరాల వరకు రాష్ట్ర ప్రభుత్వమే ట్రెజరీ వ్యవహారాలు నిర్వహిస్తుంది. తరువాత ఏళ్లు గడచిన తర్వాత స్థితిగతులు అనుకూలంగా వుంటే రిజర్వు బ్యాంకువారు ఆ రాష్ట్రాలలో తిరువాన్కూర్ బ్యాంకును తమ తరఫున ఏజెంటుగా నియమించవచ్చు. పోతే, మధ్యభారత్‌లో కూడా ఇదివరకు మోడరుగానే ట్రెజరీ వ్యవహారాలను రాష్ట్ర ప్రభుత్వమే నిర్వహిస్తూ వుంటుంది. ఒక్క గ్వాలియర్, ఇండోర్, రట్లామ్, ఉజ్జయినీ అలో మాత్రం ఇంపీరియల్ బ్యాంకు వారు రిజర్వు బ్యాంకు తరఫున ఏజెంటుగా వ్యవహరిస్తారు.

ఈ రెండు రాష్ట్రాలలోను తక్కిన బ్యాంకింగు వ్యవహారాలన్నీ రిజర్వు బ్యాంకువారే స్వయంగా నిర్వహిస్తారు.

ముతకబట్టల ధరల హెచ్చింపు

నూలు ధరలను మారుస్తూ ప్రభుత్వ ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 30: భారత ప్రభుత్వం ఈ సంవత్సరం తృతీయ పాదంలో (అనగా జులై ఆగస్టు సెప్టెంబర్‌లలో) వస్త్రాలను కనీసధరలుగా ఏ ఏ ధరలకు అమ్మవలసిందీ నిర్ణయించి ఈ నెల ప్రకటించింది. ముతక రకం గుడ్డల ధరలు జూన్‌లోకంటే నూటికి 5.55 వంతులనుంచి 6-75 వంతులవరకు తగ్గించారు. ఇదేవిధంగా మధ్యరకం గుడ్డల ధరలుకూడా నూటికి 0.63 వంతులనుంచి 1.58 వంతులవరకు తగ్గించబడినాయి. సన్నరకం వస్త్రాల ధరలు క్రిందటి పాదంలో కంటే నూటికి 8 9 వంతులనుంచి 11 వంతుల వరకు పెరిగాయి.

అతి సన్ననిరకం వస్త్రాల ధరలు నూటికి 8.2 వంతులనుంచి 18.8 వంతులవరకు తగ్గినవి. మార్చిలో స్వదేశీ వస్త్రధరలు వీమీ నిలకడగా లేనందువల్ల, ఏప్రిల్-జూన్ పాదానికి ముతకరకం మధ్యరకం వస్త్రాల ధరలను టారిఫ్ బోర్డు సూత్రాన్ని అనుసరించి నిర్ణయించడానికి వీలు లేకపోయింది. జనవరి-మార్చి ధరలనే ఏప్రిల్ మాసానికికూడా అన్వర్తింప జేయటం జరిగింది.

కాని మరుసటి నెలలో అనగా మేలు ఈరకం వస్త్రాల ధరలు టారిఫ్ బోర్డు సూత్రాన్ని అనుసరించి, (ఏప్రిల్ మొదటివారంలో పలికిన ప్రత్తిధరలు ఆధారం గా) సవరించబడ్డాయి. ఈ సవరింపువల్ల ఈ రకం వస్త్రాలధరలు జనవరి-ఏప్రిల్‌లోకన్న నూటికి 5 వంతులు మొదలుకొని నూటికి 24 వంతులవరకు తగ్గిపోయాయి. కాని జూన్ నెలలో ఉత్పత్తి వ్యయం అధికం కావటంవల్ల, టారిఫ్ బోర్డు సూత్రాన్ని అనుసరించి ధరలు తగినంత మేరకు హెచ్చింపబడినాయి.

పోతే ఇప్పుడు తృతీయపాదానికి ధరలను నిర్ణయించటంలో కూడా భారత ప్రభుత్వం టారిఫ్‌బోర్డు సూత్రాన్నే అనుసరించింది; అనగా, జూన్‌నెల మొదటివారంలో పలికిన పత్తిధరను ప్రాతిపదికగా తీసుకొనే పై మూడుమాసాలకు బట్టలధరలు నిర్ణయించ బడ్డాయి.

దూదిధర పెంపకం

న్యూఢిల్లీ, జులై 1. భారత ప్రభుత్వం ఇండియన్ దూది కనీస ధరలను పుట్టి ఒకటికి 55 రూపాయలు పెంచటానికి నిశ్చయించినట్లు తెలుస్తున్నది. దూది వ్యాపారస్తులు 100 రూపాయలు పెంచాలని కోరి ఉన్నారు. (స్వ. వి.)

మధ్యభారత్ కాంగ్రెస్ పార్టీ నాయకుని రాజీనామా

రెండోసారి బైఎలెక్షన్‌లో ఓటమి

ఇండోర్, జూన్ 30: మధ్యభారత్ కాంగ్రెస్ ఎసెంబ్లీపార్టీనాయకుడున్నూ, మాజీ ముఖ్యమంత్రిన్నూ అయిన శ్రీ తక్త్ మల్ జైయిను నేటి ఉదయం పార్టీ నాయకత్వానికి రాజీనామా యిచ్చారు. రాష్ట్రీయ ఎసెంబ్లీకి జరిగిన బైఎలెక్షనులో రెండవసారి ఓడిపోవడంవల్ల ఆయన రాజీనామా యిచ్చారు. హిందూమహాసభ అభ్యర్థి శ్రీ జైయినును ఓడించాడు. కెయిన్ రాజీనామానుగూర్చి ఆయన వోటమివల్ల యేర్పడిన పరిస్థితినిగూర్చి విచారించడానికి కాంగ్రెస్ ఎసెంబ్లీ పార్టీ రేపు సమావేశమవుతుంది.

గంటల పంచాంగం

శుభకృత్ సంవత్సర ఆషాఢ శుక్ల నవమి
1952 సం॥ జూలై 2 బుధవారం
బుధి నవమి ఉ 7-25 చిత్ర ఉ 10-36
వర్జ్యం సా 4-18 ల 5-49 కు.
శుక్ర దశమి జూలై 8 గురువారం
గురిదశమి ఉ 6-58 ఏకాదశి రె 5-31
స్వా ప10-40వర్జ్యం సా4-5 ల5-38కు

ఆంధ్రపత్రిక

ఓరుచేయని యొసరించిన వరదరి
యుపియుము తన మనంబున తగిలి ఆ
వారుంకు నవిపేయుటనికి వరాయణము
వరమదర్మవరమం కెంద్రన్.(మహాభారతము)

సందన సం॥ ఆషాఢ శుక్ల నవమి
బుధవారం

విశ్వాస తీర్మానం

రాష్ట్ర అసెంబ్లీలో కాంగ్రెసుపార్టీ మెజారిటీ పార్టీ కాదనే విషయంలో ఎవరికీ ఎలాంటి సందేహాలూ లేవు మైనారిటీ పార్టీగానే కాంగ్రెసు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. శ్రీ రాజగోపాలాచారి గారు ఏర్పాటుచేసిన మంత్రి వర్గాన్ని బలపరచడానికి కృషికార్ లోక్ పార్టీ, ముస్లింలీగ్ పార్టీ, కొందరు స్వతంత్రులు తీర్మానించుకున్నారు. అసెంబ్లీ స్పీకరు ఎన్నిక అయిన తరువాత జరిగిన ఒక్క వోటింగులోనూ మంత్రివర్గానికి అత్యధిక మెజారిటీవున్నట్లు ఋజువైంది. తత్రాపి ప్రభుత్వ ప్రతికూల పక్షాల బలాబల ప్రదర్శనకు అసెంబ్లీలో అవకాశంరాలేదు. గవర్నరు ప్రసంగం సమయంలో ప్రధాన ప్రతిపక్ష సభ్యులు తిరిగి నిర్గమించడంబట్టి ఆ పక్షానికి అసెంబ్లీలో మంత్రివర్గాన్ని పడదోయడానికి కావలసిన సంఖ్యాబలం లేదనే స్పష్టమైంది మంత్రివర్గప్రతిపాదనలు ఒక్కటి కూడా ఇప్పటికి శాసన సభలచే ఇంతవరకు తిరస్కరింపబడలేదు. ప్రస్తుత మంత్రి వర్గం అసెంబ్లీ విశ్వాసాన్ని కోల్పోయిందని చెప్పడానికైనా తగిన ఆధారాలు లేవు.

అసలు రాజగోపాలాచారి గారు ఇట్టి విశ్వాస తీర్మానాన్ని ఈ బడ్జెట్ సమావేశంలో గాక కాంగ్రెసు పార్టీనాయకుడుగా మంత్రివర్గాన్ని ఏర్పాటుచేసిన వెంటనే అసెంబ్లీని సమావేశ పరచినప్పుడు, అసెంబ్లీ విశ్వాసాన్ని పొందవలసి యుండెను ఇప్పుడుఅసెంబ్లీ బడ్జెట్ ప్రతిపాదనలను అంగీకరించి, మంత్రుల జీతాలను మంజూరు చేసిన ప్రచ్ఛన్నంగా విశ్వాసాన్ని ప్రకటించినట్లే అవుతుంది

ఈ పరిస్థితులలో శ్రీ రాజగోపాలాచారిగారు తన మంత్రి వర్గంలో సంపూర్ణ విశ్వాసం వున్నట్లు అసెంబ్లీ అసందిగ్ధంగా ప్రకటించాలని కోరడం అందరికీ ఆశ్చర్యం కల్గించింది తాము ఈ విధంగా కోరడానికి గల కారణాలను ముఖ్యమంత్రి మొన్నసోమవారం అసెంబ్లీలో వివరించారు. ప్రస్తుత మంత్రి వర్గం నిర్వహించవలసిన బాధ్యతలు అత్యంత గురుతరమైనవె అత్మ విశ్వాసం మనోస్థైర్యం లేనిదే మంత్రివర్గం ఈ బాధ్యతలను నిర్వర్తింప నూ లేదు. రాష్ట్ర శాసనసభకు మంత్రి వర్గంలో సంపూర్ణ విశ్వాసం వుందని ఋజువైనప్పుడు ముఖ్యమంత్రి వివరించినట్లు మంత్రి వర్గం ధైర్యంగా ఆత్మ విశ్వాసంతో పరిపాలనా బాధ్యతను నిర్వహింప గలదు. అయితే ఈ విషయంలో ముఖ్యమంత్రికి పందెహం కలగడానికి ఏమి జరిగిందో ఎవరికీ తెలియదు.

ప్రజలకు తమప్రభుత్వంలో నమ్మకం ఉన్నదీ లేనిదీ తెలుసుకునే అవకాశం లేకప్పుడు ఈ మంత్రివర్గం శాసనసభా అభిప్రాయాన్ని తెలుసుకోవడంకంటే చేయకల్గింది లేదు. శ్రీ రాజగోపాలాచారిగారన్నట్లు అరుప్పుకోట్టయ్ - పార్లమెంటరీ నియోజకవర్గం ఎన్నిక ఫలితం కాంగ్రెసుకు ప్రతికూలంగానే వుంది. "నా ప్రభుత్వం కావాలంటే కాంగ్రెసు అభ్యర్థికి వోట్లివ్వండి"అని ముఖ్యమంత్రి కోవిల్ పట్టి సభలో వోటర్లకు విజ్ఞప్తి చేశారు ఆ నియోజకవర్గం ప్రజలు కాంగ్రెసు అభ్యర్థిని ఓడించారు కాబట్టి రాష్ట్రప్రజలు ప్రస్తుత మంత్రివర్గం - రాజీనామా ఇవ్వాలని కోరుతూవున్నట్లు రాజగోపాలాచారిగారు భావించడం ఏమాత్రం సవ్యంగా లేదు అరుప్పుకొట్టయ్ పార్లమెంటరీ నియోజకవర్గంనుంచి క్రిందటి ఎన్నికల్లోఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థే ఎన్నికైనాడు. ఈ ఉప ఎన్నికలోనూ ఆ పార్టీ అభ్యర్థే ఎన్నికైనాడు. ఇందువల్ల స్పష్టమౌతున్న విషయం ఒక్కటే— ఆ నియోజకవర్గం ప్రజలు అప్పటికీ ఇప్పటికీ ఒకే విధంగా వున్నారు అని.

ప్రజలను కాంగ్రెస్ అభిమానులుగా చేయడంలో రాజగోపాలాచారిగారు కృతకృత్యులు కాకపోయి వుండవచ్చును. కాకినాడ, అరుప్పుకొట్టయ్ పలితాలను గురించి చెప్పవలసిన మాట అదొక్కటె అంతమాత్రాన రాజగోపాలాచారిగారు తాము ఎవరి విశ్వాసం అయితే గలదని భావించి మంత్రివర్గంఏర్పాటుచేసినారో అట్టి వారి విశ్వాసాన్నికోల్పోయినట్లుభావించడంనబబుగాదు ఈ ఉపఎన్నికల ఫలితాలవల్ల రాష్ట్ర అసెంబ్లీలో ప్రభుత్వ, ప్రతికూల పక్షాల బలంలో మార్పేమీ రాలేదు.

ఉపఎన్నికల ఫలితాలనుబట్టి మంత్రివర్గ అర్హతా నర్హతలను నిర్ధారణ చేయడం ఆచారం గాదు. అలాగైతే ఏ ప్రభుత్వమూ అసెంబ్లీలో, శాసన సభల్లో, మెజారిటీ వున్నప్పటికీ ఎంతోకాలం అధికారంలో వుండలేదు అయితే మొదటి ఎన్నికల్లో ఒక నియోజక వర్గంలో కాంగ్రెసు అభ్యర్థి విజయం గాంచి అదే నియోజకవర్గంలో ఉపఎన్నిక జరిగి అందు కాంగ్రెసు అభ్యర్థి పరాజయం పొందితే రాజగోపాలాచారిగారివాదనకొంతవరకు సహేతుకమౌతుంది. అట్టి పరిస్థితులలో అసెంబ్లీ విశ్వాసాన్ని పొందడానికి గాక ప్రజల విశ్వాసాన్ని పొందడానికే ప్రయత్నింపవలసి వుంటుంది

రాష్ట్ర. అసెంబ్లీ ముఖ్యమంత్రి కోరిన విధంగా మంత్రి వర్గంలో సంపూర్ణ విశ్వాసాన్ని ప్రకటింపవచ్చును. తన ప్రభుత్వమా? లేక అరాదకాన్ని ఆ శాంతీంచే ప్రతికూల పక్ష ప్రభుత్వమా ? ఏది రాష్ట్రానికి కావాలి ? అన్న ప్రశ్నలకు సమాధానంఇ వ్వాలని ముఖ్యమంత్రి రాజగోపాలాచారిగారు అసెంబ్లీని అభ్యర్థించారు. అసెంబ్లీ సభ్యులు, రాష్ట్ర క్షేమాభ్యున్నతుల దృష్ట్యాసరియైనసమాధానాన్ని ఇవ్వగల రనే మా విశ్వాసం.

తుంగభద్రా ప్రాజెక్టు

1955 కు గాని పూర్తిగాదు - హైద్రాబాదుమంత్రి వ్రేకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైద్రాబాదు జూన్ 30 తుంగభద్ర ప్రాజెక్టుమీద 1952 మార్చి వరకు 9 కోట్ల 88 లక్షల 4 వేల రూపాయలు ఖర్చు అయినట్లు హైద్రాబాదు వర్క్సు శాఖామంత్రి నవాబ్ పెద్దినవాజ్ జంగ్ బహదూర్ నేడు శాసన సభలో ప్రశ్నలకు సమాధానం ఇస్తూ చెప్పారు.

శ్రీవీరాస్వామియేసిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ఈప్రాజెక్టు అనుకున్నట్లు 1958 వాటికిగాని 1955 వాటికిగాని పూర్తి అవుతుందని ఇందుకుకారణం ద్రవ్య లోపమేనని ఆయన చెప్పారు. అయితే తుంగభద్ర అనకట్ట 1958 వాటికి పూర్తి అవుతుంది. ఈ ప్రాజెక్టు పూర్తికావడానికి మొత్తం 26 కోట్ల 88 లక్షల 70 వేల రూపాయలు కావలసివుంటాయని వర్క్సు మంత్రి చెల్లడి చేశారు.

మరికొన్ని ప్రశ్నలకు సమాధానం ఇస్తూ పంచవర్షప్రణాళికలో ఉదహరింపబడిన ఆరు చిల్లర ప్రాజెక్టుల తాలూకుపని ప్రారంభమై జరుగుతున్నదని ఈయన వ్యక్తంచేశారు. గోదావరి బవ్వార్డ సాగకపథకం మంజూరు కాలేదని, ఉత్తర గోదావరి ప్రాజెక్టు మీద మాత్రం పని సాగుతున్నదని, ఇది కూడా 1955 వాటికి పూర్తి అవుతుందని నవాబ్ జంగ్ వివరించారు.

కళ్యాణిలో మత కలహాలు

కళ్యాణిలో మతికలహాలు జరిగి అందరు వల్ల అల్ప సంఖ్యాకుల క్షేమానికి భంగం వాటిల్లినదంటూ పి. డి. ఎఫ్. తాలూకు శ్రీ సయ్యద్ హుస్సేన్ లేచిన విరామ తీర్మానాన్ని ప్రవేశ పెట్టడానికి నేడు హైద్రాబాదు శాసనసభ స్పీకరు శ్రీ వైద్యా అనుమతి నిరాకరించారు. హోం మంత్రి శ్రీ బిందూ అల్లరుల విషయం ప్రభుత్వానికి ఏమీ తెలియదని. తాను ఆ ప్రాంతం కలెక్టరును స్వయంగా కళ్యాణికివెళ్లి సంగతి సందర్భాలు పరిశీలించ వలసిందిగా ఉత్తర్వులు జారీచేసి వున్నానని చెప్పారు. ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు రాష్ట్రంలో మతి కలహాలు తలఎత్తకుండా చూచే విషయమై అందరికన్నా ప్రభుత్వం ఎక్కువ ఆత్రంగావున్నది అందువల్ల ఈ విషయంలో విరామ తీర్మానాలతో నిమిత్తం లేదని వివరించారు.

కమ్యూనిటీ ప్రాజెక్టులు

హైద్రాబాదుకుగాను భారత ప్రభుత్వం కేటాయించిన కమ్యూనిటీ ప్రాజెక్టులను నిర్వహించేందుకు గాను హైద్రాబాదు ప్రభుత్వం 10 మంది సభ్యులతో ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో ముఖ్యమంత్రి, మరో ఏడుగురు మంత్రులు, శ్రీ చెల్లాడి హైద్రాబాదు అభివృద్ధి కమిషనర్ శ్రీ జహీర్ అహ్మద్‌లు సభ్యులుగా నియమితులైనారు. ఈ ప్రాజెక్టులలో ప్రతి ఒక్క దానికి 65 లక్షల చొప్పున ఖర్చు అవుతుందని అంచనా వేయబడుతుంది. ఇట్టి పి హైద్రాబాదుకు రెండు భారీ ప్రాజెక్టులు, ఒక అభివృద్ధివర్గ కేటాయింపబడినాయి.

జై ఎలెక్షనులు

పి. డి ఎఫ్. సభ్యులు శ్రీయుగులు వెంకటరమణారావు, రావి నారాయణ రెడ్డి, డా॥ జయసూర్య, పి. రాఘవరావులు శాసన సభలో తమ స్థానాలకు రాజీనామాలు ఇచ్చినందువల్ల ఖాళీ అయిన భూవగిరి, హుజూర్ నగర్, వరదన్నపేట, పెద్దమునగాల, హనుమకొండ నియోజక వర్గాల లై ఎలెక్షనులకు తేదీలు ఎన్నికల ట్రిబ్యునల్ వారు నిశ్చయించారు. భూవగిరిలో ఆగస్టు 15వ తేదీనాడు, హుజూర్ నగర్ వరదన్నపేట నియోజక వర్గాలలో సెప్టెంబరు 4వ తేదీనాడు, పెదమునగాల, హనుమకొండల్లో సెప్టెంబరు 7వ తేదీ పోలింగు జరుగుతుంది. ఈ అయిదుగురిలో నల్లగొండ పార్లమెంటుకు గూడా ఎన్నిక అయిన కారణంగా శాసన సభకు రాజీనామా ఇచ్చారు. శ్రీ వెంకట రమణరావు మాత్రం పి డి ఎఫ్. తో తగాదాపడ్డి రాజీనామా ఇచ్చారు.

ఆంధ్ర, తెలంగాణా కమ్యూనిస్టుల సమావేశం

విశాలాంధ్ర సాధన నిమిత్తం ఐక్య ఉద్యమాన్ని ప్రారంభించేందుకు గాను తెలంగాణా కమ్యూనిష్టులు, ఆంధ్రా కమ్యూనిష్టులు త్వరలోనే హైద్రాబాదులో సమావేశమై చర్చలు జరపగలరని తెలుస్తున్నది ఈ విశాలాంధ్ర ఆశయాన్ని బలపరిచే అన్ని వ్యవస్థలను సంఘటితపరిచి పడపాలన్నది గూడా వీరి ఆశయాల్లో ఒకటి అని అనుకుంటున్నారు.

ఉస్మానియా విశ్వ విద్యాలయ వ్యవహార పోరసంఘం

ఉస్మానియా విశ్వ విద్యాలయ వ్యవహార పోరసంఘం అన్న పేరుతో బయలుదేరిన ఒక సంఘం ఈ విశ్వవిద్యాలయాన్ని కేంద్రప్రభుత్వం చేసుకోవడం తగినపని కాదని,ప్రజాభిమత విరుద్ధమైన ఇట్టిచర్యను విరమించుకోవాలని ఆర్థిస్తూ భారత ప్రధాన మంత్రి నెహ్రూకు, హోర్ల మెంటు సభ్యులకు ఒక విజ్ఞప్తి పంపుకున్నారు ఈ సంఘం తాలూకు 23 గురు సభ్యులు దీనిమీద సంతకాలు పెట్టారు.

భూమి పంపకం

(1 వ పేజీ తరువాయి)

స్వామ్య సూత్రపద్ధతిని ప్రజలచే ఎన్నుకోబడాలి.

ప్రభుత్వం యీ కమిషనులకు కొంతమంది పలహారులను నియమిస్తుంది ఏ ప్రాంతంలో ఎంత భూమి రైతులకు పంచడానికి లభ్యంఅయేదీ ఆ భూమిని ఏయే రైతులకుపంచవలసిందీ యీ కమిషనులే నిర్ణయిస్తాయి

భూస్వాముల బదినుంచి దళులుపరుచు కోబడిన భూమినిలువయెంతో అదికూడా యీ కమిషనే నిర్ణయిస్తాయి. భూమికి కొత్తగా పట్టాపొందిన రైతు పూర్వపు ఆసామికి కొన్ని వాయిదాల మీద ఆ భూమినిలువ అంతా చెల్లించివేయాలి. జానపదాభివృద్ధి పథకాల నిర్వహణలో ప్రభుత్వం అనధికారసంస్థల సహాయాన్ని కూడా వినియోగించుకోవాలనీ, ఇందు నిమిత్తం ఇట్టిసంస్థల ప్రతినిధుల సమావేశం ఒకటి త్వరలో ఏర్పాటు చేయాలనీ కమిటీ సూచించింది

ఈ ప్రాజెక్టుల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వానికి తోడ్పడేందుకు అనధికార సభ్యులతో కూడిన ఒక బోర్డును ఏర్పాటు చేయాలనీ, అంతేగాకుండా ప్రతి రాష్ట్రంలోను ఒక ప్రాజెక్టు అచ్చంగా ఇట్టి అనధికార సంస్థల పరంగా నిర్వహించదలడాలనీ కమిటీ వారు సిఫార్సు చేశారు.

జానపదాభివృద్ధి పథకాలలో కుటీర పరిశ్రమలకు ఇతోధిక ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ పథకాలు అమలు జరుగుతున్న ప్రాంతంలో ప్రాతిపదిక విద్యను ప్రచారం చెయ్యాలి.

కమ్యూనిటీ ప్రాజెక్టులక్రింద వచ్చే 3 ఏళ్లలో 65 లక్షలు వెచ్చించటం చాలా దుబారాఅనీ, అదీగాక ఈ ప్రాజెక్టుల నిర్వహణలో భారత ప్రభుత్వం విదేశ సహాయంమీద అతిగ ఆధారపడడం కూడా మంచిది కాదనీ కమిటీ సూచించింది. కమ్యూనిటీ ప్రాజెక్టులను ఇదే మోస్తరుగా దేశంఅంతటా అమలు జరపాలంటే, కనీసం 1000 కోట్ల రూ. అయినా ఖర్చు పెట్టవలసివుంటుంది ఇతిధనం మనవద్ద ఎలాగున లేదు. పోనీ, కమ్యూనిటీ ప్రాజెక్టులను కొన్ని ప్రాంతాలలో మాత్రమే అమలు జరిపితిక్కిన ప్రాంతాలలో మానుకుండా మనుకుంటే అది పక్షపాతమే అవుతుంది. కాబట్టి స్వయంగా మనతావుతుకు మించని, దేశంఅంతటా అమలుపరచ గల్గినటువంటి పథకాలను మాత్రమే మనం తయారు చేసుకోవాలని కమిటీ అభిప్రాయపడింది.

పెప్సూలో భూస్వాముల దౌర్జన్యాలు : శాంతిభంగ పరిస్థితి

పాటియాలా, జూన్ 30. పాటియాలా తూర్పు పంజాబ్ సంస్థాన యూనియన్‌లో భూస్వాములు రైతులను భూములనుంచి వెళ్ళగొట్టటం ఫలితంగా కొట్టాటలు బయలుదేరి శాంతి భద్రతలు భంగపడుతున్నట్లు పెప్సూ యునైటెడ్ ఫ్రంటు (ప్రభుత్వ పక్షం) కార్యవర్గం నేడు జరిపినచర్చవల్ల తెలుస్తున్నది భూస్వాములు రైతులను తరిమివేయకుండా ఆరికట్టటానికీ, శాంతిభద్రతల రక్షణకు కలిసచర్యలు తీసుకొనటానికీ యునైటెడ్ ఫ్రంటు కార్యవర్గం నిశ్చయించింది.

ముఖ్యమంత్రి సర్దార్ గ్యాన్‌సింగ్ రాళేవాలా ఇటీవల భూస్వాములకు, రైతులకు ఒక హెచ్చరిక చేస్తూ, తరిమివేయబడ్డ రైతులకు తిరిగి వాళ్లభూములను స్వాధీనం చేస్తామనీ, రైతులు బలవంతాన ఆక్రమించుకున్న భూములను తిరిగి లాగిజెస్తామనీ అన్నారు. కల్లోలిత ప్రాంతాల్లో పరిస్థితులను చక్కచేయటానికి తగిన పోలీసు బందోబస్తు చేయబడుతున్నది.

పెప్సూ కాంగ్రెసు కార్యవర్గం కూడా నిన్న రాత్రి ఈ సమస్యపై చర్చించి, రాష్ట్రంలో ఏర్పడ్డ తీవ్ర పరిస్థితిని చర్చించటానికి శాసనసభ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పరచాలని ప్రభుత్వానికి సూచించింది సంఘర్షణలను నిలబరించటానికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలని సూచించింది.

కమ్యూనిరికార్డులనుపట్టి రాష్ట్రంలో భూస్వాముల ఇష్టం ఉన్నంత వరకే సాగుచేయగల కౌలుదార్లకింద 10,46,582 ఎకరాలూ, జీరాయితీ కౌలుదార్లకింద 5½ లక్షల ఎకరాలూ ఉన్నట్లు తెలుస్తున్నది.

అబ్దుల్‌రహీం తరపున హెబియస్‌కార్పస్ దరఖాస్తు

ప్రస్తుతం గుల్బర్గా సెంట్రల్ జైలులో డెటినూ గావున్న అబ్దుల్ రహీం అనే అతినితరపున హైద్రాబాదు హైకోర్టులో దాఖలుచేయబడిన హెబియస్ కార్పస్ పిటీషన్ త్వరలోనే హైకోర్టు డివిజన్ బెంచీ ముందుకు విచారణకు రాబోతున్నది. ఈ రహీంను డిటెయిన్ చేసి వుంచడానికి అయిన కారణాలు ఈ విధంగా వున్నాయి. హైద్రాబాదులో పోలీసుచర్య జరిగిన అనంతరం సైన్యంలోంచి పారిపోవడమే గాక, ఈ రహీం రజాకార్లదగ్గర ఆయుధాలు, మందుగుండు సామాగ్రి తీసుకొని కమ్యూనిస్టులకు అమ్మాడు. హైద్రాబాదు సైన్యంతాలూకు వారిదగ్గరనుంచి గూడా ఇంట్లాగే సంపాయించి వీటిని కమ్యూనిస్టులకు అమ్మాడు. ఇందులో ఇతనికి హైద్రాబాదు సైన్యం తాలూకు సిపాయి మూలిక్ లీన్ అబ్దుల్లాకు లాలోచివుంది. అక్టోబరు 10వ తేదీనాడు ఇతడు అరెస్టుచేయబడ్డాడు అప్పుడు అతనివద్ద ఒక బుల్ డాగ్ ఇంగ్లీషు రివాల్వరు, 10 రౌండ్లు మందుగుండు సామాను వున్నాయి.

సోషలిస్టు ప్రజాపార్టీల సమ్మేళన

కే ఎమ్. పి. పి. కమ్యూనిస్టులతో తెగతెంపులు చేసుకోవాలి

న్యూఢిల్లీ, జూన్ 30. కే ఎమ్ పి పి సోషలిస్టుపార్టీలను కలిపేసి ఈ రెండుపార్టీలస్థానే ఒక ప్రజాస్వామ్యవామపక్షాన్ని ఏర్పరిచే సూచన నేడు యిచ్చట సమాప్తమైన కిసాన్ మజ్దూర్ పార్టీ కార్యవర్గసభ ఆమోదం పొందింది. ఉభయపక్షాలను ఏకంచేసే పద్ధతులనుగూర్చి సోషలిస్టుపార్టీ నాయకులతో యింకా సంభాషణలు జరపాలని కార్యవర్గంవారు తమపార్టీ అధ్యక్షుణ్ణి కోరారు.

ఈ కార్యవర్గ సంభాషణలనుగూర్చి సోషలిస్టుపార్టీ కార్యదర్శి శ్రీ అశోక్ మెహతా ఇలా అన్నారు. "ఏకం కావాలనే భావనను ఉభయపక్షాలు స్థూలంగా అంగీకరిస్తున్నవి. విశదాలను విచారించి నిర్ణయాలు చేయాల్సి వున్నది ఉభయపక్షాల మధ్యవున్న స్వల్పవిభేదాలను పరిష్కరించుకోవలసివున్నది" శ్రీ అశోక్ మెహతా ఇలా చెప్పినప్పటికీ కే. ఎమ్. పి పి కమ్యూనిస్టులతోను, మద్రాసునందలి యునైటెడ్ డెమొక్రాటిక్ ఫ్రంట్‌తోను పూర్తిగా తెగతెంపులు చేసుకుంటేనే గాని ఉభయపార్టీల సమ్మేళనము అచరణలోనికి రాదని ప్రముఖ సోషలిస్టు నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఉభయపక్షాలను ఏకంచేయడానికి ఇది ముఖ్యమైనదిగావుంటుందనియా వారలవారు అన్నారు. సోషలిస్టుపార్టీ ప్రస్తుత పేరు మార్చడానికిన్నీ, కొన్నిరాష్ట్రాలలో కే. ఎం పి. పి. కాంగ్రెసుపార్టీకి తోడ్పడుతున్నందు కున్నూ వీరు అసమ్మతి తెలిపారు.

ఈ ఉభయపార్టీలను ఏకంచేసే విషయమై అంత్యనిర్ణయం ఆగస్టు మొదటివారంలో జరుగుతుందని అనుకుంటున్నారు జూలై ఆఖరులోగాని, ఆగస్టు ప్రారంభమునగాని సోషలిస్టు, కే. ఎం పి. పి. నాయకులభేటీ బొంబాయిలో జరుగుతుంది. ఇప్పటికు పూనాలో నిరసనదీక్షను అవలంబించివున్న శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఆ దీక్షనువిరమించి, సంభాషణలలో పాల్గొనేటంత వరకు అంత్యనిర్ణయము జరుగవీలులేదని సోషలిస్టు వర్గాలవారు అంటున్నారు. జూలై 1వ అంతమవుతుంది. ఆయన కోలుకోడానికి 15 రోజులవుతుంది.

గోరక్‌పూరు రైల్వే కార్మికులపై జరిగిన కాల్పులవిషయంగూడా కే. ఎం. పి. పి. కార్యవర్గంవారు విచారించారు. ఈ కాల్పుల విషయమయి విచారణ చేయడానికి న్యాయమూర్తులను నియమించాలని పార్లమెంటులో కోరినకోర్కెను ప్రభుత్వంనిరాకరించినందుకు సభవారు సంతాపం వెలిబుచ్చుతూ యీ కాల్పులనుగూర్చి విచారించడానికి పార్టీ రాష్ట్రీయ కార్యవర్గం ఒక సంఘాన్ని నియమించాలని కోరారు.

భూముల స్వాధీనపు బిల్లు

కౌన్సిల్ ఆమోదం

మద్రాసు జూలై 1: రెవెన్యూ మంత్రి మాణిక్యవేలు శాయకర్ గారు ప్రతిపాదించిన 1952 భూముల స్వాధీనపు బిల్లుకు మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు వారు నిన్నను ఆమోదం తెలిపారు ప్రతిపక్షనాయకులు ఎస్ బి. ఆదిత్యన్, కె. బాలసుబ్రహ్మణ్య అయ్యర్ బుర్రా సుబ్రహ్మణ్యం బి. గురునందనరావు ప్రభృతులు, ఏకాసనం చేసినా కౌన్సిలు సభవారి ఆమోదముద్రను పొందడానికి గాక వ్యతిరేకిస్తూ, వారి పలహాను కూడా మన్నించాలని కౌన్సిలుసభ్యులనుగూడా సంప్రదించి కమిటీలలో వయ్యవలెననీ చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి మద్దుకు భాగా జ్ఞాపకం ఉంచుకొని వ్యవహరించ గలమన్నారు. స్వాధీనం చేసుకొన్న విక్రయ పద్ధతిని ఇవ్వడమే ప్రభుత్వ దిల్లులోని సంకల్పమన్నారు అట్లే చర్చ లేకుండా బిల్లును సభవారు ఆమోదించారు.

కార్పొరేషను ఎన్నికలు

క్రయ స్తవులకు, ముక్లింలలో స్త్రీలకు కార్పొరేషనులో ఉన్న ప్రత్యేక స్థానములు ప్రస్తుతానికి, ఉండుననీ వాటి రద్దు తర్వాత ఆలోచిస్తామనీ, స్థానిక శాఖామాత్రులు నాయకంటి శంకరరెడ్డిగారు కౌన్సిలు ప్రశ్నోత్తరాల సభలో చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నిక విషయం ఆలోచనలో ఉన్నదనీ,నవంబరు1వ తేదీకిమున్నిపల్ ఎన్నికలు పూర్తికాగలవనీ, సాధ్యమైనంత త్వరలో పంచాయితీల ఎన్నికలు జరుగగలవనీ అన్నారు. మున్సిపాలిటీల విస్తృతాధికారాలనుగూర్చి సమర్పించబడిన వివేదిక ఆలోచింపపడుతోందన్నారు

తర్వాత కౌన్సిల్ ఛైయిర్మన్ అధ్యక్షులు వారి స్థానంలో లేనప్పుడు ఆ స్థానాన్ని అలంకరించడానికి కె భూమ్యం శ్రీమతి మంజుభాషిణి, జాస్తి సీతా మహాలక్ష్మమ్మ, డా॥ షణ్ముగంచెట్టిగారల పేర్లను కౌన్సిలు చెర్మన్లు సూచించారు

వివిధ కమిటీల ఎన్నికల గూర్చి మంత్రులు ప్రతిపాదించబడిన తీర్మానాల ఆమోదింప బడిన తర్వాతి జూలై 4వ తేదికి సభను అధ్యక్షులు వాయియ వేశారు.

ఇండియాను కాదని కాశ్మీర్ స్వతంత్రం కావాలని చూస్తున్నదట

లండన్ టైమ్స్ ఆరోపణ

లండన్, జూన్ 30. కాశ్మీర్ ప్రజలు ఇండియా - పాకిస్థాన్‌లు రెండింటినీ కూడా కాదని స్వతంత్రులు కావాలని అభిప్రాయపడుతున్నారని లండన్ టైమ్స్ పత్రిక నేడు తన సంపాదకీయ వ్యాసం లో వ్యాఖ్యానించింది.

"యుద్ధవిరమణ హద్దులకు రెండు వైపులా ఎంతెతినఉండాలి అన్న అంశంమీద ఇండియా-పాకిస్థాన్ ప్రతినిధులకు ఒప్పందం కుదర్చాలని మధ్యవర్తి గ్రాహం ఒకవెంపన ప్రయత్నిస్తున్నారు. ఇదే సమయంలో షేక్ అబ్దుల్లా పాలనకింద వున్న కాశ్మీర్ భూభాగంలో జరుగుతున్న విపరీత సంఘటనలకు భారత పార్లమెంటు ఆందోళన నెందుతున్నది. అయితే పండిత నెహ్రూ గ్రహించినది ఆయన విమర్శకులు గ్రహించలేకపోయింది ఒక అంశం వున్నది' కాశ్మీర్ ఎంతో కాలంనుంచిదుష్పరిపాలనతో బాధలు పడి ఉన్నదనీ, మొదటిపారిగా తమ వ్యవహారాలను నిర్వహించుకునే అవకాశాన్ని సంపాదించిన కాశ్మీర్ ప్రజలు తీవ్రజాతీయవాదులుగా మారి, ఇతరుల జోక్యాన్ని కంటగించుకుంటున్నా'రనీ అన్నదే ఆవిషయం" అని ఆ పత్రిక వివరించింది.

కాశ్మీర్‌దినం సందర్భంలో ఉజ్జయినిలో ఘర్షణ

ఉజ్జయిని, జూన్ 29 నేటి ఉదయం స్థానిక జనసంఘసభ్యులుకాశ్మీర్ దినం సందర్భంలో ప్రదర్శన జరుపుతుండగా, వాళ్ళమీదకు ఒక ద్రావకపు బుడ్డి విసరబడ్డది 28 మందికి స్వల్పగాయాలు తగిలినవి. పోలీసు అధికారులు వెంట వెంటనే పరిస్థితులను అదుపుచేశారు.

జనసంఘ ప్రతినిధులను, బొహ్రా ముస్లింతెగ ప్రతినిధులనూ జిల్లామేజస్ట్రేటు నగర పోలీసు కార్యాలయానికి పిలిపించి, శాంతిభద్రతల రక్షణపై వీరి హామీలను తీసుకున్నారు. పాయింత్రానికి ద్రావకపుబుడ్డి విసరిన నేరానికి నలుగురు అరెస్టు అయిపోరు

ఢిల్లీకి కాశ్మీర్ ప్రతినిధుల రాక

న్యూఢిల్లీ, జూలై 1: కాశ్మీర్ రెవన్యూమంత్రి అఫ్‌జల్ బేగ్, డిప్యూటీ హోంమంత్రి ధార్, ప్రధాన పార్లమెంటరీ కార్యదర్శి మీర్ కాశీం నేడు భారత ప్రభుత్వంతో సంప్రదించే నిమిత్తం ఇక్కడికివచ్చారు కాశ్మీర్ ప్రధాని అబ్దుల్లా ఖాద్రి రోజులోనే ఇక్కడికివచ్చి వీటిలోపాల్గొంటారని తెలుస్తున్నది.

బస్సు సర్వీసు జాతీయంచే సేవిధానం

మదరాసు నగరానికి బయట విస్తరింపచేసే ఆలోచనలేదట

మదరాసు, జూలై 1: మద్రాసు అసెంబ్లీ యీ దినం శ్రీ కే శివషణ్ముగం పిళ్లగారి అధ్యక్షతను ఉ॥ 10-30 గంటలకు సమావేశమైంది ప్రశ్నోత్తరముల సమయంలో శ్రీ కే. కృష్ణరావుగారు వెనుక 9-8-50 తేదీని అసెంబ్లీలో కొన్ప ప్రశ్నకు సమాధానంగా అప్పటి ప్రభుత్వం దక్షిణార్కాడు చెంగల్పట్టు నెల్లూరు జిల్లాలందు బస్సు సర్వీసులను జాతీయం చేయటానికి నిశ్చయించినట్లు తెలిపిన విషయం యిప్పుడే స్థితిలో నున్నదని అడిగారు.

ట్రాన్సుపోర్టు మంత్రి డా॥ యు. కృష్ణరావుగారు ప్రభుత్వంవారు మదరాసు నగరం వెలుపల బస్సు సర్వీసులను జాతీయ మొనర్చే విధానమును అనుసరింప లేకుండుటకే నిశ్చయించి యున్నదని బదులు చెప్పారు

ప్ర - ఆ నిర్ణయానికి కారణాలేమి?

స - పరిపాలనకు సంబంధించిన కారణాలతోపాటు జిల్లాలో బస్సు సర్వీసులను ప్రస్తుతం జాతీయం చేయకూడదనే నిర్ణయానికి ప్రభుత్వము రావడము కారణాలై యున్నవి

శ్రీ పి. రామమూర్తి - నగరంలోని ట్రాన్స్‌పోర్టును ప్రైవేటుసంస్థకు ఒప్పగించే ఆలోచన యేమైనా ఉన్నదా.

స -: ఇప్పుడట్టి ఉద్దేశ్యమేమీ లేదు.

ఉత్తర ప్రదేశ్‌లో కంట్రోల్సు రద్దు

లక్నో, జూన్ 30. యు. పి. లో ధాన్యం రవాణా మీద ధరలమీద వున్న కంట్రోల్సు సమస్తం జూలై 1 నుంచి తొలగించ బడతాయి.

యు. పి. ప్రభుత్వ ఆహార శాఖా మంత్రి శ్రీ పి లి గుప్తగారు నేటి రాత్రి రేడియోలో ప్రసంగిస్తూ, ఈ విషయాన్ని వెల్లడి చేశారు.

యు పి. ప్రభుత్వంవద్ద దాదాపు 5 లక్షల టన్నుల ధాన్యం నిలవ వుందనీ, రేపటినుంచ క్రింద వున్న ప్రజలకు కొరత ప్రాంతాలలోని ప్రజలను రేపలపాటు పోషించడానికి ఈధాన్యం సరిపోతుందనీ ఆయన అన్నారు

ఇదివరకు ఉన్న చౌకధరల దుకాణాలు రేషన్ దుకాణాలు రద్దుచేయబడవు అవి మామూలు ప్రకారం స్థానిక ప్రజలకు ధాన్యం సప్లయిచేస్తూ నేవుంటాయి.

ఆంధ్ర రాష్ట్ర నిర్మాణ ప్రయత్నాలు

రాయలసీమ మహాసభ తీవ్ర ప్రాతికూల్యం

మద్రాసు, జూన్ 30. రాయలసీమ మహ

క్రీడారంగం

వింబుల్డన్ టెన్నిస్‌లో సింగిల్స్ చాంపియన్ శాలిట్ ఓటమి

వింబుల్డన్, జూన్ 30: ఈ వేళ జరిగిన వింబుల్డన్ టెన్నిస్ చాంపియన్‌షిప్ పోటీలలో టెన్నిస్‌లోతన్న ప్రధాన అంశం ప్రస్తుతపు సింగిల్స్ చాంపియన్ అయిన ఆర్. శాలిట్ (అమెరికా) ఓటమి. నేడు జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో ఆస్ట్రేలియన్ ప్రతినిధి ఎం. రోజ్ శాలిట్‌ని ఓడించాడు. టెన్నిస్ సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో మరొక పోటీలో మాజీ ఆస్ట్రేలియా చాంపియన్ జె రోస్టాన్ (డ్రాల్డ్) (ప్రస్తుతం ఈజిప్టు ప్రతినిధి) ఆస్ట్రేలియన్ చాంపియన్ మెక్‌గ్రిగర్‌ని ఓడించాడు.

అమెరికన్ ప్రతినిధుల్లో ఒకడయిన టోన్. స్టాం అమెరికా నంబర్ వన్ అయిన బి. పైకాస్‌ని ఓడించాడు. ఆస్ట్రేలియన్ ప్రతినిధి టెడ్డీ మన్ దక్షిణాఫ్రికా ప్రతినిధి స్టర్గెస్‌ని ఓడించాడు. టెన్నిస్‌సింగిల్స్ సెమిఫైనల్స్ బుధవారంనాడు జరుగుతవి. టెడ్డీమన్ (ఆస్ట్రేలియా) ఎం. రోజ్ (ఆస్ట్రేలియా)తోనూ, జె. డ్రాల్డ్స్ (ఈజిప్టు) టోన్. స్టాం (అమెరికా) తోనూ ఆడుతారు.

మిక్స్‌డ్ డబుల్స్ మూడవ రౌండులో ఇండియా ప్రతినిధి నరేంద్రనాథ్ మిస్ జి. బట్లర్ (అమెరికా)లు కాల్డ్‌వెల్ (థరీ), మిస్ ట్రోబర్ (బ్రిటన్)లను ఓడించారు.

ఇండియా-లాంకషైర్ క్రికెట్

మాంచెస్టర్, జూన్ 30. ఇండియా-లాంకషైర్ జట్ల మధ్య జరుగుతున్న క్రికెట్ పోటీలో ఈవేళ ఇండియా జట్టు మొదటి ఇన్నింగ్సులో 7 వికెట్ల నష్టానికి 351 పరుగులను చేసింది. ఇందులో ఉమ్రిగర్ 204 పరుగులను చేశాడు. లాంకషైర్ మొదటి ఇన్నింగ్సు స్కోరు 363.

204 పరుగులను ఉమ్రిగర్ సంపాదించటానికి 5 గంటల 15 నిమిషాలు పట్టింది. ఇండియాజట్టు మిగిలినవాళ్ల స్కోర్లలో అధికారి సంపాదించిన 45 పెద్దది.

ఇండియా మొదటి ఇన్నింగ్స్:- రాయ్ 5, డి. కె. గైక్వాడ్ 30, అధికారి 45, మంజార్డ్ 0, ఉమ్రిగర్ 204, మంత్రేకర్ 6, రామ్‌చంద్ 14, దివేచా (అవుటుకాదు) 27, పేస్ (అవుటుకాలేదు) 2, ఎక్స్‌ట్రాలు 28, మొత్తం 7 వికెట్లకు 351.

లాంకషైర్ బౌలర్లలో లోహార్న్, బార్టన్‌లు చెరిరెండు వికెట్లనూ, స్మిత్ హెర్రీ, గ్రేస్ తలా ఒక వికెట్‌నూ తీసుకున్నారు.

ఎం. సి. సి పాకీ

మద్రాసు, జూన్ 30: ఎం.సి.సి. పోటీ టూర్నమెంటులో ఈవేళ జరిగిన మొదటి సెమి ఫైనల్సులో కెంగుళూరు కాపర్స్ మైసర్స్ జట్టు కెంగల్పట్ రిజర్వు పోలీసుజట్టును ఓడించింది (1-0). కేపు జాగుపూర్ బ్లూస్ జట్టు కూడ కెంగుళూరు హిందూస్థాన్ ఏర్ క్రాఫ్ట్ జట్టుకూ జరిగే రెండవ సెమి ఫైనల్స్‌లో గెలిచినవాళ్లతో కాపర్స్ జట్టుఆడుతుంది. కాపర్స్ జట్టు ఫైనల్సు దాకా రావటం ఇది వాలుగోసారి.

ఎం. యు సి ఫుట్‌బాల్

ఈవేళ సాయంత్రం ఎం. యు. సి ఫుట్‌బాల్ క్వార్టర్ ఫైనల్సులో హిందూస్థాన్ ఏర్ క్రాఫ్టు జట్టు గ్రాస్ హాపర్స్ జట్టును ఓడించింది. (2-0) సెమిఫైనల్స్‌లో ఏర్ క్రాఫ్టు జట్టు ప్రస్తుత చాంపియన్ అయిన హైదరాబాద్ జట్టుతో పోటీ చేస్తుంది. మొదటి సెమిఫైనల్సులో ఇప్పటికి రెండు పార్టు డ్రాచేసిన సూర్యాస్పోర్ట్స్ (తేకాడూన్)కూ, లింకాపోర్టు స్పోర్ట్స్ జట్టుకూ (మద్రాసు) రెండవ తేదీన తిరిగిపోటీ జరుగుతుంది.

అనంతపురం క్రికెట్

అనంతపురం, జూన్ 30: ఈనెల 26వ తేదీన స్థానిక కె. ఎస్. ఎస్. క్రికెట్‌జట్టుకూ, యస్. యస్. బి. జట్టుకూ పోటీ జరిగింది. కె. ఎస్. ఎస్ జట్టు 5 వికెట్ల 49 పరుగులతో గెలుపొందింది.

మొదటి ఇన్నింగ్స్: కె ఎస్ క్రికె. జట్టు 84; ఎస్. ఎస్. బి జట్టు 26: రెండవ ఇన్నింగ్స్‌లో కె. ఎస్. ఎస్. జట్టు 5 వికెట్లకు 59 పరుగులు చేసి డిక్లేరు చేశారు. ఎస్. ఎస్. బి. జట్టు 28 పరుగులు చేసింది.

కె. ఎస్. ఎస్. మొదటి ఇన్నింగ్సులో జి. బి శేషాద్రి 9 ఎస్. కుమారకర్ 6 పరుగులు చేశారు. రెండవ ఇన్నింగ్సులో ఎస్ శేషగిరి 27 కుమారకర్ 18 పరుగులు చేశారు కె. ఎస్. ఎస్. కాలర్లలో మొదటి ఇన్నింగ్సులో ఎస్. శేషగిరి 9 పరుగులకు 6 వికెట్లనూ, కుమారకర్ 10 పరుగులకు 4 వికెట్లనూ పాధించారు. రెండవ ఇన్నింగ్సులో శేషగిరి 14 పరుగులకు 6 వికెట్లనూ, కుమారకర్ 7 పరుగులకు 4 వికెట్లనూ సంపాదించారు

ఎస్. ఎస్. బి. మొదటి ఇన్నింగ్సులో పి. శేషదాస్ 11 పరుగులు చేశాడు. రెండవ ఇన్నింగ్సులో ఎల్. శివరామమూర్తి 7 కృష్ణ 7 పరుగులు చేశారు. బౌలింగులో మొదటి ఇన్నింగ్సులో శేషదాస్ 18 పరుగులకు 6 వికెట్లనూ, శివరామమూర్తి 9 పరుగులకు 4 వికెట్లనూ, రెండవ ఇన్నింగ్సులో శేషదాస్ 24 పరుగులకు 4 వికెట్లనూ పాధించారు. (ఎ. వి.)

దేశంలో చిత్రకారుల హీనస్థితి

సన్మానసభలో జి. వెంకటాచలంగారి అభిభాషణ

మద్రాసు, జూన్ 30 మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో చిత్రకళకు ప్రాతినిధ్యం యిచ్చే తీలం పుతో గవర్నరు గారు ఎం ఎల్. సి గా నామినేట్ చేసిన జి. వెంకటాచలం గారిని మద్రాసులోని చిత్రకారులు నిన్న సాయంకాలం మ్యూజియం లో సభజరిపారు. సభకు లెజవాడ గోపాలరెడ్డి గారు అధ్యక్షత వహించారు

చిత్రకారుల తరపున ఎం. ఆర్. జంబులింగంగారు స్వాగతపత్రం చదివారు కళావిమర్శకుడు పేరు పొందిన వెంకటాచలంగారు యిప్పుడు యంయల్. సి. అయినందువల్ల చిత్రకళకు చిత్రకారులకు ప్రోత్సాహం లాగలదని ఆశించారు.

వెంకటాచలంగారు స్వాగతప్రత్యుత్తరానికి కృతజ్ఞతా వల్లడిస్తూ మన దేశంలో చిత్రకారుల స్థితి ఎంత హీనంగావున్నదీ వివరించారు. ప్రతి మున్సిపాలిటీలోనూ టౌన్ హాళ్ళలో స్థానిక చిత్రకారుల రచనలు కొని పెట్టించే ఏర్పాటు చేయాలనే పుద్దేశం తమకు వున్నదని చెప్పారు. చిత్రకారులకు సలహాలను యిస్తూ, వ్యక్తిగతమే వ్యాపారంలో పడవద్దని హెచ్చరించారు సాంప్రదాయాన్ని విస్మరించి చేసే చిత్రరచన అర్థరహితమౌతుందన్నారు.

గోపాలరెడ్డిగారు తమ అధ్యక్షోపన్యాసంలో వెంకటాచలంగారు ఇన్నిండ్లుగా కళావిమర్శకుడుగా దేశానికి చేసిన సేవను కొనియాడారు. ప్రత్యేకించి యీయన హైదరాబాద్‌లోని సలార్ జంగ్ మ్యూజియం ఏర్పాటు విషయంలో కనుపరచిన శ్రద్ధ ప్రశంసనీయం అన్నారు. ప్రతిదానికి ప్రభుత్వంమీద ఆశపెట్టుకోవటం మంచిది కాదని సామ్యంగా సలహా యిచ్చారు.

చిత్రకళలకు సంబంధించినంతవరకు సాంప్రదాయాలు ఏమిటో, భారతీయ చిత్రకళలకు గల ప్రత్యేక గుణాలేమిటో కళాభిజ్ఞులైనవారు వెల్లడి చేయటం చాలా అవసరమని డా॥ గిడుగు సీతాపతిగారు అన్నారు.

యూనివర్సిటీ విద్యలో సంగీతానికి చోటు యిచ్చినట్లే చిత్రకళాభ్యాసానికి కూడా అవకాశం యివ్వటం భావ్యమని యస్. యస్. రామమూర్తి అన్నారు. డా॥ అయ్యప్పన్ గారు తమ ప్రసంగంలో మద్రాసు చిత్రకారులు సంఘీభావంలేక ఎంతగా నష్టపోతున్నదీ వివరించారు.

ఎస్. ముత్తుస్వామిగారి వందనాలతో సభముగిసింది.

మద్రాసులోని చిత్రకారులు కొందరు యీసందర్భంలో తాము రచించిన చిత్రాలను కొన్నిటిని మ్యూజియంలో ప్రదర్శనకు ఏర్పాటుచేశారు. ఈప్రదర్శనను వెంకటాచలంగారు ప్రారంభించేశారు. ఈ ప్రదర్శనం జూలై 7 వరకు, ప్రతిరోజూ వుదయం 9 నుంచి సాయంకాలం 4 వరకు తెరచివుంటుంది.

బళ్లారిలో కలరా

10 మంది మరణం

బళ్లారి, జూన్ 29: బళ్లారి పట్టణములో మొత్తం మింతవరకు 65 మందికి కలరావ్యాధి సోకినట్లును, అందులో పదిమంది మరణించినట్లును, అధికారప్రకటనవలన తెలియుచున్నది వీరిలో 35 మంది ఇతర ప్రాంతములో జాడ్య మారంభమై ఇక్కడికి వచ్చినవారు 15 మందికి కలరాయని "సంకేయము"గా నున్నదట. పురపాలక ఆరోగ్యశాఖవారు తగు చర్య గైకొనుచున్నారు. 1500 మంది యినాక్యులేషను చేయబడెను. జాడ్యము తగిలినవారికి ప్రభుత్వాసుపత్రిలో ప్రత్యేక ఆవరణలో నివారణ జరుగుచున్నది.

బ్లాకుమార్కెటు కేసు

బందరు, జూన్ 26: ఈ రోజున బందరులోని మిల్లుగుడ్డల వర్తకుడు పువ్వాడ రంగనాథం మిల్లు మల్లు గ. 1-8 1-1-9 8 అమ్మబడినవిడి రూ. 1-4-0 లకూ, అమ్ముచుండగా బ్లాకు మార్కెటు సబ్ ఇన్‌స్పెక్టరు శ్రీ బి. ఉమామహేశ్వరరావుగారు పట్టుకొని, వర్తకుని అరెస్టుచేసి, సరుకు సీలు చేశారు. (స్వ. వి)

అనంతపురం తాలూకా కాంగ్రెసు సంఘము

నూతన కార్యవర్గం ఎన్నిక

ఈనెల 18వ తేదీన మధ్యాహ్నం 3 గం. లకు జిల్లా కాంగ్రెసు భవనములో జిల్లా పంథం ఆదేశానుసారము నూతన తాలూకా కాం కార్యవర్గ ఎన్నిక జరిగింది. 27 మంది సభ్యులు హాజరైనారు.

శ్రీ టి. రాజశేఖర రెడ్డిగారు అధ్యక్షులుగను, శ్రీ పి. లక్ష్మన్న, శ్రీ బి. ఈశ్వరరెడ్డిగార్లు వుపాధ్యక్షులుగానూ, శ్రీ టి. రంగారెడ్డిగారు ప్రధాన కార్యదర్శిగానూ శ్రీ జె. సి. లింగప్పగారు సంయుక్త కార్యదర్శిగాను, కె శేషయ్యశెట్టి, కె. కోలింగయ్యగార్లు అర్థసైలింగ కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు.

శ్రీయుతులు గా. చక్రవర్తి రాజగోపాలాచార్యులవారు ధన్యవాదం శేషనింగ కంట్రోలు తొలగించినందుకు వారిని మిక్కిలి అభినందిస్తూ, రాజాజీ ప్రభుత్వమును బలపరస్తూ ఏకగ్రీవముగా తీర్మానించడమైనది.

తమిళనాడులో నీటి కొరత

సైన్యోద్యోగుల సహాయ కార్యక్రమ ప్రారంభం

మద్రాసు, జూన్ 30: భారత ప్రభుత్వ ఆదేశానుసారం నీటి కొరత వల్ల బాధపడుతున్న ప్రజల సహాయార్థం తమిళనాడులోని అయిదు జిల్లాలలో సైన్యోద్యోగులు ఈ రోజున నూతులు లోతుచేసే కార్యక్రమం ప్రారంభించినట్లు మద్రాసు ప్రాంతీయ సైన్యాధిపతి మేజర్ జనరల్ హెచ్.ఎమ్. మోహితే ప్రకటించారు.

పత్రికా విలేకరులతో గోష్ఠిలో జనరల్ మోహితే ఇంకా ఇలా చెప్పారు.-

"మోమానికి సరిఅయిన రాయలసీమలో నీటికొరత తీర్చడానికి సైన్యోద్యోగులు ప్రారంభించిన కార్యక్రమం విజయవంతంగా సమాప్తమైన తరువాత తమిళనాడులోని ప్రజలకుకూడా తోడ్పడుమని ప్రభుత్వం ఆదేశించింది. తదనుగుణంగా రాయలసీమలో ఇంతవరకు అట్టి కార్యక్రమంలో నిమగ్నులైవున్న సైన్యోద్యోగులను తమిళనాడుకు పంపడమైనది కోయంబత్తూరు, సేలం, తిరుచిరాపల్లి, రామనాథు, మధుర జిల్లాలలో నూతులు లోతు చేయమని ప్రభుత్వం సూచించింది.

"కోయంబత్తూరు జిల్లా పల్లడం, ధారాపురయాలలోను, తిరుచిరాపల్లి జిల్లా కరూర్, తిరుమయంలలోను, సేలంజిల్లా నామక్కాల్, తిరుచెంగోడ్‌లలోను, రామ్‌నాడు జిల్లా తిరుపుత్తూరు. కరైకుడిలోను, మధురజిల్లా పళనిలోను నీటికొరత తీవ్రంగా ఉన్నది: ఈ రోజున ఉదుమలపేట, కరూర్ తిరుమయం, రామ్‌నాడ్ ములనూర్, ఆరుప్పూర్ వెలక్కోయిల్‌లలో నూతులు లోతుచేసే కార్యక్రమం ప్రారంభమైనది. ఇంకా రాయలసీమలో అనంతపురంలో మిగిలి ఉన్న సైన్యోద్యోగులు చేరగానే బాలైర్ పరేది ప్రాంతంలో సేలం, జిల్లాలో కూడా ఈపని ప్రారంభ మౌతుంది. ప్రస్తుతానికి తతిమ్మా నాలుగు జిల్లాలలోనే సైన్యోద్యోగులు తమ కార్యక్రమం ప్రారంభించారు.

"ఈ సహాయ కార్యక్రమంలో పాల్గొనే సైన్యోద్యోగులకు కోయంబత్తూరు కేంద్రంగా ఉంటుంది. లెఫ్టినెంట్ కర్నల్ హోదా కలిగిన అధికారి ఒకరు వారికి అధిపతిగా ఉన్నారు.

"పైన వివరించిన అయిదు జిల్లాలలోను సైన్యోద్యోగులు కేవలంనూతులు లోతు చేయడం మాత్రమే నిర్వహిస్తారు. కాని రాయలసీమలో వలె నీటి సరఫరా బాధ్యత కూడా ఇతర బాధ్యతలు కూడా వహించారు."

ప్రభుత్వం శాశ్వతిక లక్ష్యం ఏమైనా విధేశించిందా అని ప్రశ్నించగా సాధ్యమైనంత త్వరితంగాసాధ్యమైనన్ని ఎక్కువ ప్రదేశాలలోనిప్రజలకు నీరు లభ్యమయ్యేటట్లు చేయడమే తమ లక్ష్యమని జనరల్ మొహితే చెప్పారు. ఈ కార్యక్రమానికి సైనిక పరిభాషలో 'ఫామిక్ ఆపరేషన్ నంబర్ 2' అని పేరు పెట్టినట్లు ఆయన చెప్పారు.

కంట్రోలుర్దద్దుకు హిందూపురం కాంగ్రెస్ హర్షం

హిందూపురం, జూన్ 30: ఈ మధ్య తూపట్టణ కాంగ్రెస్ కార్యవర్గం కె. ఆర్. పట్టణారాయణగారి అధ్యక్షతన సమావేశమై ఆహారపదార్థములపై కంట్రోళ్లను, రేషను పద్ధతిని రద్దుపరచిన ప్రభుత్వ సాహసచర్యను హర్షిస్తూ, అభినందిస్తూ ఒక తీర్మానం చేశారు. ప్రజలు ప్రభుత్వముతో సహకరించి ఆహారధాన్యాల కంట్రోళ్ళ రద్దును జయప్రదమొనర్చాలని అర్థిస్తూ కూడ తీర్మానించారు.

నూలు, వస్త్రములపై గల అన్ని నిర్బంధములను జంటనే తొలగించవలసిన భారతప్రభుత్వాన్ని కోరుతూ, ఈ విషయమై మద్రాసు ప్రభుత్వము కేంద్రప్రభుత్వముపై తగుచర్య తీసికొనవలెనని ప్రార్థిస్తూ మరొక తీర్మానం చేశారు.

వర్షాలు లేకపోవడంవల్ల రైతులకు చాల ఇబ్బంది ఏర్పడిందనీ, కావున వ్యవసాయమునకై విద్యుచ్ఛక్తిని రైతులకు సరఫరాచేయాలనీ, ప్రభుత్వం వెంటనే తగుచర్య గైకొనాలనీ ఇంకొక తీర్మానము చేశారు. (స్వ. వి.)

బుడమేటి సంఘ కార్యవర్గ సమావేశం

గుడివాడ, జూన్ 26. నిన్న మధ్యాహ్నం 3 గం గుడివాడ రవీంద్ర భవనంలో శ్రీ పర్వతనేని బసవశంకరరావుగారి అధ్యక్షతన బుడమేటి కమిటీ కార్యవర్గ సమావేశం జరిపి బుడమేటి స్కీమునుగురించి ప్రభుత్వానుకు సమర్పించుటకు ఒక మెమొరాండం తయారుచేయుటకు పర్వతి బసవశంకరరావు, వై. వి. కృష్ణారావు, జాలాది రామకోటయ్య, యర్రపత్ని వెంకటరావుగార్లతో కూడిన ఒక కమిటిని నియమించుకొన్నారు, ఈ స్కీమును అమలు పరిపించవలసినదిగా కోరుటకు ప్రభుత్వము వద్దకు రాయబారము పట్టుటకున్నూ, తీర్మానిస్తూ, మంత్రులతో అవసరమైన ఉత్తరప్రత్యుత్తర మిచ్చుటకు కార్యవర్తి కంట్రావుగార్కి అధికారం ఇచ్చుటకు తీర్మానించిరి.

అప్రోప్రియేషన్సు బిల్లుకు హైదరాబాదు అసెంబ్లీ ఆమోదం

కమ్యూనిస్టుల ఆరోపణలకు విమర్శలకు ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు సమాధానం

హైదరాబాదు, జూన్ 30 హైదరాబాదు శాసనసభలో నేడు రాష్ట్ర ఆర్థికమంత్రి డా॥ మేల్‌కోటే అప్రోప్రియేషన్ బిల్లును ప్రతిపాదించిన సందర్భంలో జరిగిన చర్చలో పి. డి. ఎఫ్. నాయకుడు శ్రీ దేశపాండే ఆరోపణలకు, విమర్శలకు సమాధానం ఇస్తూ, ముఖ్యమంత్రి శ్రీ వి. రామకృష్ణరావు కమ్యూనిస్టులు చెప్పే ప్రజాస్వామ్యానికి, కాంగ్రెసువాదులుగా తాము అమలుజరప చూస్తున్న ప్రజాస్వామ్యానికి భేదం వున్నదని స్పష్టంచేశారు

కమ్యూనిస్టులది పార్టీ నియంతృత్వములో కూడిన పీపుల్సు డెమొక్రాసీకాంగ్రెస్ వాదులంగా మేము ఇచ్చే వ్యాఖ్యానం ఇట్టిది కాదు కమ్యూనిష్టులది. నచ్చనప్పుడు, నచ్చకపోవడము. కాంగ్రెసుమాత్రం తాను భావిస్తున్న విధంగా ప్రజాస్వామ్య ధర్మాన్ని దేశంలో స్థాపించడానికి కృతనిశ్చయమై వుంది అని శ్రీ రామకృష్ణరావు అన్నారు

హైదరాబాదులో ప్రభుత్వపరిణామములు నియంతృత్వ ధోరణిలో వ్యవహరిస్తున్నట్లు శ్రీదేశపాండే ఆరోపించారు. ఈ ఆరోపణ పట్టి అసత్యం అని ముఖ్యమంత్రి ఖండించారు. కమ్యూనిస్టు ఈఏళిలో తాము ఇచ్చే ఉపన్యాసాల ద్వారా ప్రజలలో కొన్ని దురభిప్రాయాలు పాతుకు పోయేటట్లు చేద్దామని ప్రయత్నించారు. అట్టి సందర్భం ప్రదర్శితం కాకుండా మానేసిమిత్తం నేను కొంచెం ఘాటుగా సమాధానం ఇచ్చినమాట నిజమే అయితే అది నియంతృత్వం అవుతుందా? నియంతృత్వపు పద్ధతులు వారు నచ్చవు; అదికాక, అట్లా నియంతిస్తే సెరపగల శక్తిప్రవృత్తి గూడా వారలో లేదు అని రామకృష్ణారావు చెప్పారు

ప్రతిపక్షంగా తాము ప్రభుత్వంతో సహకరించి పనిచేయాలని చూస్తుంటే, ప్రభుత్వ వర్గీయులు అసహకారాన్ని విరాకరిస్తున్నారని శ్రీ దేశపాండే తన ఉపన్యాసంలో అన్నారు. ముఖ్యమంత్రి రామకృష్ణరావు, ఆర్థిక మంత్రి డా॥ మేల్‌కోటే ఇద్దరూ గూడా ఈ ఆరోపణను ఖండించారు. పి. డి. ఎఫ్ ప్రభుత్వంతో సహకరించి పనిచేస్తానంటున్నది. నిజమే ఒక చేయిని అట్టి ఉద్దేశంతో ముందుకు చాపిగూడా వుంచింది. అది గూడా నిజమే అయితే ఆరెండో చేతులో ఏమి వుందీ అన్నదే ప్రశ్న. ఈచేత్తో దాన్ని మొదలంటా తెగనరకడం జరగడంలేదా? ఈవిషయాన్ని గూడా ప్రభుత్వం ఆలోచించాలి. ప్రభుత్వం విక్కట్టగా సరిగా కమ్యూనిస్టుల పట్ల వ్యవహరించివున్నట్లయితే ఈపాటికి, తెలంగాణాప్రాంతంనుంచి స్పెషల్ పోలీసు దళాలను తొలగించే పనకాశమే లభించివుండేది అని ముఖ్యమంత్రి శ్రీ దేశపాండేకు సమాధానంచెప్పారు.

డా॥ మేల్‌కోటే మాట్లాడుతూ, కమ్యూనిస్టులు తమ ఉపన్యాసాలలో ప్రజాస్వామ్యం అంటే తమకు తోచినట్లు మాట్లాడటం వింతగాకన్పిస్తున్నదన్నారు. అయితే ప్రజాస్వామ్య ధర్మంలోవున్న విశ్వాసం ఉపన్యాసాల ద్వారా వ్యక్తంకాదు. అందుకు చేతలుగూడా అవసరం. కమ్యూనిస్టు తమచేతల ద్వారా ప్రజాస్వామ్య ధర్మంలో తమకున్న విశ్వాసాన్ని రుజూచేయాలి అని అన్నారు.

సభవారు అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించారు. ఈ బిల్లును సభవారు ఆమోదించడంవల్ల 1952 ప్రభుత్వం ఖాతాకు హైదరాబాదు సమాచార విధినుంచి 47 కోట్ల 10 వేల రూపాయలు, శాసనసభ మంజూరు చేసిన పద్దులక్రింద జమకట్టబడుతుంది.

ఈ బిల్లును ప్రతిపాదించిన సందర్భంలో జరిగినచర్చలో పి. డి ఎఫ్. నాయకుడు శ్రీ దేశపాండే ప్రభుత్వం ప్రతిపక్షంవారి "నిర్మాణాత్మకమైన సూచనలను" కొనివిట్టించుకోకుండా వ్యవహరిస్తున్నదని, ప్రభుత్వం ఇట్లా వ్యవహరించే పక్షంలో తనపార్టీ సహకారాన్ని పొందే ఆశలను ప్రభుత్వం వదులుకోవచ్చునని, ప్రభుత్వము, ప్రభుత్వపక్షీయులు, కమ్యూనిష్టులమీద, పీపుల్సు డెమొక్రాటిక్ ఫ్రంటుమీద లేనిపోని ఆరోపణలుచేసి వారిని రెచ్చగొడుతున్నారని ఉపన్యసించారు.

ఈమధ్య రాష్ట్రంలో జరిగిన మునిసిపల్ ఎన్నికలను బట్టిచూస్తే, తెలంగాణాలో కాంగ్రెసు పరువుప్రతిష్టలు సేలమట్టం అయినట్లు రుజూ అయిందన్నారు. ఇట్లా ఈవిధంగా పడిపోతున్న కాంగ్రెస్ వ్యవస్థీకరణాన్ని పోటీలు పెట్టి నిల్వడానికి ఎన్ని ప్రయత్నాలు జరగాలో అన్నీ జరిగాయని, తెలంగాణా పోరాటాన్ని ఉపసంహరించిన అనంతరం కమ్యూనిష్టులు ఒక్క దౌర్జన్యంగూడా చేయలేదని, ప్రభుత్వం తెలంగాణాలో ఇప్పుడు జరుగుతున్న విషయాలను విచారించదానికి ఒక కమిటిని వేస్తే, దానితో తాము సహకరించి పనిచేస్తామని శ్రీ. డి. ఎఫ్. నాయకుడు హామీ ఇచ్చారు.

ప్రజాస్వామ్యం దాని అర్థం దీన్ని గూర్చిన పరామర్శగూడా ఈయన ఉపన్యాసంలో కొంత స్థానాన్ని ఆక్రమించుకుంది. ప్రభుత్వం వారి పక్షం, డిక్షనరీలలో ప్రజాస్వామ్యం అంటే, అర్థం అంనరు అనుకునే దానికన్నా వేరుగా వ్రాయబడివున్నట్లు తనకు తిట్టుతున్నదని ఈయన అన్నారు అదేగనుక యథార్థం కాకపోతే, ప్రజాస్వామికధర్మానుసరణం ఎన్నికల్లో నెగ్గివచ్చిన ఒకపార్టీసభ్యులను ప్రభుత్వం ఎందుకు విశ్వసించడంలేదో చెప్పవలసిందని ఆయన అడిగారు. పోలీసుబడ్జెట్టు తగ్గించమంటే తగ్గించలేదు. రైతు కవులుచట్టం విషయమై గూడా అంతే ఆశాభావం కన్పించడం లేదు. వార్తాసంస్థలకు సహాయం చేయడం అంటే, ప్రతిపక్షం వాదాన్ని బహిష్కరించేట్లు చూడటంగా పరిణమిస్తున్నది. పత్రికలు పక్షపాతరహితంగా వుండాలి. విషయనిష్ఠమైన బుద్ధితో వ్రాయాలి. అదికాక ప్రభుత్వం అవినీతిని సహిస్తున్నది. జాగీర్దారుకు పరిహారం అన్యాయంగా చెల్లిస్తున్నది. అంటూ శ్రీ దేశపాండే అన్నింటిని విమర్శించేశారు.

ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణరావు శ్రీ దేశపాండే ఈ ఆరోపణల నన్నింటిని ఖండిస్తూ, ప్రభుత్వం ప్రతిపక్షం సమావేశాన్ని పాధించడం కోసం కేయవలసినవాటికంటే ఒక అడుగు ముందు వేసిందని, అయితే ప్రతిపక్షులు అందుకు తగినవిధంగా ప్రవర్తించి వుండలేదని అన్నారు. రైతు కవులు చట్టాన్ని గూర్చి మాట్లాడుతూ, ఈ విషయమై ఒక కొత్తబిల్లు తయారు చేయబడి, తన పార్టీలో వివరంగా చర్చింపబడి, శాసనసభ ముందువుంచబడడానికి సిద్ధంగావున్నదని, దాన్ని ఈ సమావేశంలోనే ప్రవేశపెట్టి, పెత్తరు కమిటీ పరిశీలనకు పంపే ఏర్పాటు చేయాలని తాము ఆలోచిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు.

రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో రైతులు భూములలోనుంచి తొలగింపబడుతున్న ఉదంతాలు జరుగుతున్నమాట నిజమేనని ముఖ్యమంత్రి అంగీకరించారు. అయితే ఈతొలగించడం చట్టవిరుద్ధం. ఇట్టివి జరగకుండా చూడాలని, రైతు కవులు చట్టం 42 అంశం ప్రకారం ఎవ్వరిని భూముల నుండి తొలగించవద్దని కలెక్టర్లకు ఉత్తర్వులు జారీచేసివున్నాము. భూమివిషయంలో రిజిస్ట్రేషన్ ఉద్యోగుల ఆదేశాలను పాలించవలసిందని పోలీసువారికి గూడా ఉత్తర్వులు అయినాయి. అని ఆయన చెప్పారు.

ప్రతిపక్షం సూచనలను, విమర్శనలను ప్రభుత్వం పాటించడం లేదన్న మాటకు లోబడివద్దని ముఖ్యమంత్రి తన ఉపన్యాసాన్ని ముగిస్తూ ప్రతిపక్షీయులను కోరారు. ఈ ప్రతిపక్షం వారు చేసినవిగానీ అది మంచిసూచనలను, మంచి విమర్శలను ప్రభుత్వం త్రోసిపారవెయ్యదని, ఖచ్చితంగా వాటిని పరిశీలిస్తుందని ముఖ్యమంత్రి ప్రతిపక్షంవారికి హామీఇచ్చారు.

ప్రసూతిచికిత్సాలయాల స్థాపన

మైసూరు రాజప్రముఖ్ ఉద్బోధ

కోయంబత్తూరు, జూన్ 30. ఆసుపత్రులను, ప్రసూతి చికిత్సాలయాలను స్థాపించడానికి తోడ్పడాలని మైసూరు రాజప్రముఖ్ నేడు ఇక్కడ సంపన్నులను ఉద్బోధించారు. 'భారతదేశంలో తల్లులు, చంటిబిడ్డల మరణాలు విపరీతంగా వున్నాయి. స్త్రీలకు సరియైన వైద్యసహాయంలేకపోవడంవల్లను యితర దేశాల్లోకంటె మన దేశంలో తల్లులు, శిశువులు విశేషంగా మరణిస్తున్నారు. మంత్రసానులుగూడా కావలసినంతమంది లేరు. భారతదేశానికి అధమపక్షం 10 లక్షలమంది సుశిక్షితులైన మంత్రసానులు అవసరము. ఇప్పుడు దాదాపు 5,000 మంది మాత్రమే వున్నారు అని రాజప్రముఖ్ అన్నారు.

మదనపల్లిలో జూదరుల అరెస్టు

మదనపల్లి, జూన్ 28: ఈ వూరి చాకలివీధిలో జూదము జరుగుచుండగా, స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ జనాబ్ ఎస్. ఎ. బాషాగారు పోలీసుసిబ్బందితో కలిసి దాడిజరిపి 12 మంది జూదమాడుచుండగా అరెస్టుచేశారు. వారి వద్ద రూ 58-6-9 నగదును స్వాధీనము చేసుకొని కేసుపెట్టారు

మద్రాసు రివిన్యూబోర్డు మెంబరు శ్రీ వి. ఎస్. హెబ్బాడిగారు మొన్న యిచ్చుటికివచ్చి నిన్న పట్టణములోని రెవిన్యూ పులను తనిఖీ చేశారు.

నగరంలో వనమహోత్సవం

వ్యవసాయశాఖామంత్రి ప్రారంభోత్సవము

మద్రాసు, జూలై 1: మన దేశపు భాగ్యము వృక్షసంపదపై ఆధారపడి ఉన్నది. మనజాతి సంస్కృతి పుణ్యారణ్యములలో లీనమైఉన్నది. మన శిల్పకళాపరిపక్షత్తులు, ఆచార్య పీఠములు, తపోభూములందు విలసిల్లినవి. వృక్షరోపణక్రియ పవిత్ర సంతానముల నొకదానినిగా పరిగణించి మన పూర్వులు శ్రద్ధచేసినారు. ఇహపరసాధనమై, ఉభయతారకమైన ఈ వనమహోత్సవంలో ప్రజలు ఇతోధికంగా పాల్గొని తమ విధ్యుక్త ధర్మాన్ని నిర్వహించాలి" అని మద్రాసు ప్రభుత్వ వ్యవసాయశాఖా మాత్యులు రాయదుర్గం నాగన్న గౌడగారు నేడు ఉదయం త్యాగరాయనగరం పాపగల్లు పార్కులో వనమహోత్సవానికి ప్రారంభిస్తూ చెప్పారు

మేయరు పి బగతులాగారు సభాధ్యక్షులు స్వాగతమిస్తూ ఆరామములు కంటికి రమ్యములై బుర్రలను ఇల్లపరచి, మనస్సును రంజిల్లజేయునని, భగవద్గీతా పారాయణ సమయమున మునీంద్రులు మనస్సును నకు తట్టిన ఈ కల్యాణోద్యమము జాతిసంపదకు అభివృద్ధికారక మన్నారు.

కమిషనరు పి. వరసింహంగారు ఈ ఏడాది పదిలక్షల చెట్లు పట్నంలో నాటుటకు నిశ్చయించామనీ, ఒక్కొక్క చెట్టు ఒక్కొక్క ఖరీదు చొ॥న అమ్ముతారనీ, డా॥ వరేశిమొదలయ్యారు పార్కు రాబిన్‌సన్ పార్కు మున్నగు చోటులలోఇవిదొరుకుననీఎరువు ఊరికే సప్లయిచేస్తామనీ అన్నారు. గతంలో వేసిన 12 వేల చెట్లలో 9 వేలు బ్రతికాయన్నారు.

నాగన్న గౌడగారు ఇల్లాచెప్పారు. "చక్కనిని వృక్షచ్ఛాయలలో నిండిన రాచబాటలు, ఆరామములతో నిండిన సుందర నగరములు, పాంథారణ్యములతో నిండిన పర్వత పంక్తులు దేశ సంపదకు నిండైన తార్కాణములు. వృక్షసంపదతో వర్షసంపద లభించును. వర్షాగమనంతో పుష్కలమైన పంట పండి దేశము సుభిక్షము అగును. అందువల్ల వృక్షముల ఉనికి మనుకులు మనకు జీవన్మరణ సమస్య అయినది "మన విశ్వకళా పరిపక్షత్తులు వనభూములందే వర్ధిల్లినవి. పాంథ్యజ్యములు పాంథారణ్యములందే విలసిల్లిఅంతరించినవి. మనలో జ్వలమైన విజయనగర పాంథ్యజ్యము విద్యారణ్యము నందే ప్రవర్ధమానమై దిగంతవిశ్రాంతి కీర్తి న

విశ్వాసతీర్మానం అప్రస్తుతం

అసెంబ్లీలో సభ్యుల విమర్శ

సోమవారం మధ్యాహ్నం ఫలహారానంతరం అసెంబ్లీ తిరిగి సమావేశమైనపుడు శ్రీ పి. రామమూర్తి గారు ప్రసంగం సాగిస్తూ ముఖ్యమంత్రి ఈ సభ వారి విశ్వాసం కలదని తీర్పు బడసినప్పటికీ అరుప్పుకోట్టయిలో ప్రజలిచ్చిన తీర్పును యే మాత్రం మార్చలేరని అన్నారు. ముఖ్యమంత్రి యిపుడు బడ్జెటులో కొన్ని కొత్త పన్నులను వేయదలచి యున్నారని ఆ పన్నులు గూర్చి ప్రజలలో ప్రతికూలమైన ఆందోళన బయలేరవచ్చునని తిలచి అట్టి ఆందోళన తలయెత్తి పండునట్లు చేయటానికి ముందు జాగ్రత్తలో ఆయన తనమీద సభవారికి విశ్వాసముందనే నిర్ణయమును బడయాలకు యీ పన్నుగడను పన్నినారని అన్నారు. ఎన్నికలలో కాంగ్రెసుకు ప్రతికూలంగా ప్రజలు యిచ్చిన తీర్పు యిచ్చిన పంగతి అందరికీ విదితమే రాజాజీ ప్రభుత్వం పట్ల విశ్వాసము న్నదా లేదా అని అసెంబ్లీలో తీర్పు బడయటంవల్ల యేమాత్రం ప్రయోజనం లేదు అతీర్పు ప్రజలనుండి తిరిగి తీసుకుంటే తప్ప సరియైన నిర్ణయం అనలేము. ఎన్నికలలో కాంగ్రెసు పార్టీకి ప్రతికూలమైన తీర్పు లభించినూడా ఈ కొత్త పన్నుగడద్వారా శ్రీ రాజగోపాలాచారిగారు విశ్వాసం బడయుటకు ప్రయత్నించడం ప్రజలను మోసం చేయడమే అనవలెను.

ఆహారకంట్రోలు తొలగించి వేయడం చిక్కుపని అని సెలవిచ్చినట్లే తప్పవుతుంది. అదే ముఖ్యమంత్రి గాని కాంగ్రెసువారు గాని అంటే దానిని ఎవరూ తప్పు అనరు. రాజగోపాలాచారిగారు వెనుక గవర్నరు జనరలుగా మండినపుడు విశాఖపట్నంలో ఆహారం తక్కువగా నున్నపుడు కంట్రోలు అవసరమేనని కంట్రోలు తీసి పోతే ప్రజావిద్రోహులు లాభంపొంద ప్రయత్నిస్తారని అన్నారు.

ఇపుడు కంట్రోలు తొలగించినూ ధరలు మాత్రం పెరుగుతూనే ఉన్నవి. కంట్రోలు లేని సమయంలో దొంగ మార్కెటు ప్రబలకుండా మా పార్టీ ప్రజల బలముతో అరికట్టి తీరుతుంది ప్రజలంటే ఎవరని శ్రీ సుబ్రహ్మణ్యం గారు అడుగుతున్నారు. ప్రజలంటే, కార్మికులు కర్షకులు వ్యాయమైన పారిశ్రామికులు, తుదకు పెట్టుబడిదార్లు కూడా యనియే మా అభిప్రాయం. అనేకజిల్లాలో రైతులనుభూస్వాములు తొలగించివేస్తున్నారు. అట్టివారిని ఆపాలని నేను ముఖ్యమంత్రిని కోరాను. భూస్వామ్యసంస్కరణమునకు శాసనం త్వరలో జరిపి రైతులు కష్టాలు తొలగించకపోతే ప్రజలదుస్థితి తొలగదు.

భాషారాష్ట్రాలు పరిపాలనాసౌకర్యం కోసంగాని ప్రజాసమస్య కాదని వారిభావం. నిన్న అసెంబ్లీలో యీ ప్రశ్న వచ్చినపుడు వారి సమాధానం కూడా యీ ధోరణిలోనే ఉంది. భాషారాష్ట్రాలే ప్రజాస్వామ్యానికి పునాది అవుతుంది. అందుకే భాషారాష్ట్రాలు ఏర్పడాలి. ముఖ్యమంత్రి ఆంధ్రరాష్ట్రం విషయమై సెప్రూహాకు వ్రాసిన లేఖాంశములను బయట పెట్టాలి. అది ప్రజలకు సంబంధించిన సమస్య అగుటవల్ల ప్రజా ప్రతినిధులు దానిని తెలుసుకోటానికి హక్కుకలదు బ్రిటిష్‌వారు 150 యేండ్లలో చేసెత పరిశ్రమను అణచివేయలేక పోయారు అయితే కాంగ్రెస్ ప్రభుత్వం తమ రేండ్ల పరిపాలనలో చేసెత పరిశ్రమను పూర్తిగా చంపివేయ గలిగారు. కమ్యూనిస్టులు, ప్రతిపక్షం అరాచకం పురికొల్పుతున్నట్లు ముఖ్యమంత్రి అంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ పరిపాలనవల్ల అరాచకం ప్రబలింప చేశారుగాని కమ్యూనిస్టులుగాని ప్రతిపక్షం వారుగాని కాదు. కమ్యూనిస్టులు యేయే స్థలంలో హత్యాకాండ సాగిస్తూ ప్రజలను హింసించివల్లు ప్రచారం చేయబడియున్నదో ఆ స్థలాల్లోనే ప్రజలు కమ్యూనిస్టులనే ప్రతినిధులుగా ఎన్నికలందు ఎన్నుకొని యున్నారు. దానినిబట్టే కమ్యూనిస్టులకు ప్రజలప్రోద్బలం ఉన్న సంగతి సువిదితమౌతున్నది. ఈ నిర్మాణానికి ఓటుచేస్తే ప్రజాహితానికి వ్యతిరేకంగా ఓటు చెసినట్లు అవుతుంది. భాషారాష్ట్రాలకు వ్యతిరేకంగా ఓటు చేయటమే అవుతుంది.

శ్రీ వి. చిదానందం:- నా అభిప్రాయంలో ఈతీర్మానం అకాలంగా ప్రతిపాదించబడింది కమ్యూనిస్టులు శత్రువు నెం 1 మి డబ్ల్యు డి శత్రువు నెం 2 అని అన్నారు అల్లాకాకుండా ప్రజాద్రోహులను శత్రువు అని అంటారనుకున్నారు ప్రభుత్వం ప్రజల శ్రేయస్సుకోసం ఏమీ చేయలేదు ప్రజలకు కనీస న్యాయం కూడ జరుగుట లేదు. రాయలసీమలో క్షామం దుర్భరమై జనం వలస పోయే వరకు ప్రభుత్వం సహాయ కార్యక్రమం ప్రారంభించ లేదు. మద్య నిషేధం రద్దు చేయుట గూర్చి ముఖ్యమంత్రి ఎక్కువ పట్టుబట్ట కూడదని అన్నారు త్రాగే వాళ్ళని రాక్షసులన్నా నాకు అభ్యంతరం లేదు. కాని వారి ప్రభుత్వం పన్ను వసూలు చేయకుండా వుండవచ్చు ప్రభుత్వం త్రాగేందుకు అనుమతులు ఇవ్వటం న్యాయం కాదు మద్యనిషేధం పూర్తిగ విఫలమైంది ఆహార ధాన్యముల కంట్రోలును రద్దు చేయటం బాగావుంది ఈ విషయంలో ప్రభుత్వ విధానమును పరిశీలిస్తున్నాను. భూమి శిస్తును పెంచటం బస్సు ప్రయాణీకుల పన్ను వలన సామాన్య జనం కష్టాలు పడతారు ఆహార ధాన్యాలపై సబ్సిడీలు రద్దు చేయాలన్న చెప్పిన తీర్మానమును బలపరచారు.

శ్రీ ఫెర్నాండెజ్ తీర్మానమును బలపర్చారు.

శ్రీ స్వయంప్రకాశం: అరుప్పుకోట్టై ఎన్నికలో రాజగోపాలాచారిని ఎందుకు కలవపరుస్తున్నదో నాకు అర్థం కాకుండా వుంది అరుప్పుకోట్టైలో వచ్చిన పరాజయం మదరాసులో జయంగా మారదు మార్చలేరు. తానురాగానే అంతా మారిపోతుందని రాజాజీ అనుకున్నారుగాని అల్లా ఏమీ జరుగలేదు. అదే రాజగోపాలాచారిగారికి వచ్చిన బాధ. 1937 లాగానే 1952 లో కూడా నడిచిపోతుందనుకున్నారు. ప్రజలు తెలివిమంతులుగా మారారువారికి ఏమి కావాలో ఎవరు ఏమిటో కాగా తెలుసును. 1952 లో రాజాజీ ముఖ్యమంత్రిగ వుండి పరిపాలించతిగరు ఆయన ప్రజలకు దూరమై పోయాడు. వారికి ప్రజల మనస్సు తెలియదు. అదీగాక రాజగోపాలాచారిగారికి ప్రతిపక్షులతో అలవాటు లేదు. ప్రతిపక్షమువారిని అరాచకులనే వారు ముఖ్యమంత్రిగ వుండతగరు. ఇతర మంత్రులుగూర్చి చెప్పనక్కరలేదు. కారణం వాళ్లు లేదాస్తు అనే వాళ్లు మాత్రమే నన్ను నమ్మండి అని రాజాజీ అంటున్నారు ఏమిచయదలచారో మాత్రం ఏమీ చెప్పలేదు. ఈ ప్రతిపాదనవల్ల బడ్జెటు ప్రాధాన్యమే ఇచ్చిపోయింది. వ్యక్తి ప్రతిష్ఠ ప్రజల శ్రేయస్సుకంటే ప్రధానమైంది ప్రజాస్వామ్యం దృష్ట్యాతీర్మానమునకు వ్యతిరేకంగా ఓటు చేయగోరారు.

విజయనగరం రాజా రాజగోపాలాచారిగారు విశ్వాసం కావాలనటం చూసి ఆశ్చర్యమైంది. కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోతే తనమీద విశ్వాసం లేదట్లేనని అన్నారు. యీ తీర్మానం ద్వారా ప్రజల నిర్ణయము తిరగదోడి ప్రతిష్ఠ కాపాడుకోవాలని చూస్తున్నారు. మేము కాంగ్రెసుతో పోట్టపడినామని డి ఎఫ్‌తో చేతులు కలపలేము. భవిష్యత్ గూర్చి చెప్పలేము యా డి. ఎఫ్. మారవచ్చు మేము మారవచ్చును. కమ్యూనిస్టులకు అంతర్జాతీయ సంబంధాలు వున్నంతవరకు జాతి క్షేమం ప్రధానం కనుక వారికి కలవడు రాజగోపాలాచారిగారు బ్లాంక్ చెక్కు అడుగుతున్నారు. కాంగ్రెసు దుష్పరిపాలనకు వ్యక్తిగతంగా రాజగోపాలాచారి బాధ్యులుకారు కాని వారు పాలనకువచ్చి మాడు నెలలే అయింది వారు కొన్ని మంచిపనులు చేసి చూపించేవరకు తీర్మానమునకు అనుకూలంగ వుండలేమని తెలుపుటకు విచారిస్తున్నాం.

శ్రీ కే పి. గోపాలన్: మలబారులోని కాంగ్రెసుకు ఎన్నికలలో ఓటమి చేకూరినది. ఇందుకు కారణం పోలీసుల అత్యాచారాలే కారణం. పోలీసులు స్త్రీలను అవమాన పరచడమే కాకుండా జానవిధాలలో హింసించిన సందర్భాలున్నాయి. పోలీసులు పుంస్థలాలలో యిండ్లకు నిప్పంటించారు ఇట్టి అత్యాచారాలు జరిగినందువల్లనే ప్రజలకు ప్రభుత్వంపట్ల ద్వేషంప్రబలి ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఓడింపబడ్డారు. శ్రీ సి రాజగోపాలాచారిగారు కాంగ్రెసు ప్రభుత్వాధిపతిగానున్న కారణం చేత వారిని ప్రజలు యేమాత్రం బలపరుపజాలరని నా విశ్వాసం. కార్మికులస్థితిని వృద్ధిపరచుటకు రాజాజీ ప్రభుత్వం యేమీ చేయడంలేదన్నారు. కొత్తగా తలపెట్టియున్న భూమిపన్ను బస్సులపన్నులవల్ల సామాన్యజనుల మీదనే భారం ఎక్కువగునుగాని ధనికుల కేమాత్రం బాధింపజాలవు రాష్ట్రంలో అరాచకం కాంగ్రెసు ప్రభుత్వం వల్లనే వచ్చింది అందువల్ల కాంగ్రెసు ప్రభుత్వమును వదలగొట్టుట ప్రతి దేశభక్తుని కర్తవ్యమని చెప్పి సభ్యులు తీర్మానమును త్రోసివేయాలని కోరారు.

శ్రీ కే. వెంకయ్య: ముఖ్యమంత్రి శ్రీ సి రాజగోపాలాచారిగారు అరుప్పుకోట్టై ఓటర్లు తన యడల విశ్వాసం ఉంటే కాంగ్రెసు అభ్యర్థికి ఓటు చేయాలని కోరారు అయితే ఆనియోజకవర్గం ఓటర్లు ఆయనకు ప్రతికూలమైన తీర్పుయిచ్చారు ఆ ఎన్నికఫలితం కాంగ్రెసుకు వ్యతిరేకమైతే తాము రాజీనామా నిస్తామని శ్రీరాజగోపాలాచారిగారు చెప్పారు. కాని అప్రకారం వారు రాజీనామా యివ్వక యిపుడు అసెంబ్లీలో తనమీద విశ్వాసం ప్రకటించాలని కోరడం పబుబుగాలేదు అసెంబ్లీ సభలో ప్రతిపక్షంతోగాని ప్రభుత్వపక్షంతోగాని చేరని కొందరు స్వతంత్ర సభ్యులున్నారు. వారిని తమునైపు త్రిప్పుకోనే ఉద్దేశ్యంతో యీతీర్మానం తేబడియున్నది ముఖ్యమంత్రి యడల విశ్వాసమున్నదీ లేనిదీ ప్రజలు నిర్ణయిస్తారు గాని అసెంబ్లీప్రతినిధులు కాదన్నారు.

శ్రీ స్వర్ణ్ణ వేమయ్యగారు ఈప్రభుత్వంలో అనేక యిబ్బందులు ప్రజలు పడుతున్నారనే విషయం అందరికీ తెలిసినప్పటికీ యీ కైనా పరిస్థితులు బాగుపడతాయని నమ్మటానికి నిదర్శనాలు కనపడుటలేదు హరిజనులు పాగుబడిచేస్తున్న భూములు తీసుకోమని ప్రభుత్వం చెప్పియుదానికి వ్యతిరేకంగానే చేస్తున్నారు. ఈలాంటి భూము లిపుడు గైరులుగాని రాజకీయ బాధితులుగాని సేద్యం చేయకుండా బీడుగా నుంచడమే జరుగుతున్నవి పోలీసులహింస ప్రజలకు రానురాను ఎక్కువగనే ఉంటున్నది. కాంగ్రెసు ప్రభుత్వం పట్ల స్వార్థం స్వప్రయోజనం ఆశించే వారు తప్ప యితరు లెవరూ యీ మంత్రివర్గాన్ని బలపరచేవారు లేరు.

శ్రీ గోపాల గౌండర్ గారు శ్రమజీవులపార్టీ ఎన్నికలలో కాంగ్రెస్‌తో పోటీచేసి చాలా స్థానాలు గెలుచుకొంది కనుక యిపుడు శ్రీ రాజాజీ తనయెడల విశ్వాసం కోరుకూ తెచ్చిన తీర్మానము యీ పార్టీ బలపరుపజాలదన్నారు. ప్రస్తుత కాంగ్రెసు ప్రభుత్వమునకు యిదివరకే సంఖ్యాబలం ఉండియు యిపుడు కొత్తగా తిరిగి తీర్పునుకోరడం యెందుకో అర్థంకావడంలేదన్నారు.

శ్రీ ఎ. కొరాన్ (కమ్యూనిస్టు): హరిజనులకోసం ఏమీ చేయవందున ప్రభుత్వంవారి సహకారము పొందలేక పోయిందన్నారు.

శ్రీ సి. పుల్లారెడ్డి (కమ్యూనిస్టు). రాజాజీ వాగ్దానములు తప్ప ఇంతవరకు చేసింది ఏమీలేదు. కరవులో పర్కారులలో కొంతవరకు తమిళనాడులో పరాజయంపొంది ఇప్పుడు రాయలసీమలో కాంగ్రెసును బలపర్చాలని ప్రయత్నిస్తున్నారు. ఈ విషయం బడ్జెటులో రాయలసీమకు చేసిన కేటాయింపులను చూస్తే తెలిసిపోతుంది. రాయలసీమప్రజలు రాజాజీ చేస్తున్న ఈ ట్రిక్కును గమనించాలన్నారు.

శ్రీ పి. శివయ్యగారు ప్రతిపాదనకు వ్యతిరేకంగా మాట్లాడుతుండగ స్పీకరు సభను మంగళవారం ఉదయంవరకు వాయిదావేశారు.

2 వ రోజు చర్చ

అసెంబ్లీ: విశ్వాస తీర్మానం:

మదరాసు, జూలై 1: అసెంబ్లీలో ప్రశ్నోత్తరములు అయిన తరువాత నేడు కూడా రాజాజీ మంత్రివర్గం పట్ల విశ్వాస ప్రకటన తీర్మానం పై చర్చ జరిగింది

శ్రీ పులుపుల శివయ్య (కమ్యూనిస్టు) మాట్లాడుతూ జనరల్ ఎన్నికల్లో, తరువాత జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెసు ఎడల ప్రజలకు విశ్వాసం లేదని తేలిపోయిందన్నారు. "ఈ తీర్మానం ఇప్పుడు తీసుకొని వచ్చుటకు ఏవో లోపాయికారీ కారణములు వుండవచ్చును. ఆ విషయమై ఇతరులు ప్రస్తావించి వున్నారు. రాజగోపాలాచారి చరిత్ర చూస్తే ఒక వింత ప్రజాస్వామి అని తెలుస్తుంది. ఈయన చీరాల కార్మికులపై కాల్పులు చేయించిన కాంగ్రెసువాది నామినేటు చేయించుకొని ముఖ్యమంత్రి అయిన కాంగ్రెసువాది. అర్డినెన్సు ద్వారా పన్నులు వేసే కాంగ్రెసువాది. ఆహార ధాన్యాలపై కంట్రోలు రద్దు, నాన్‌గజెటెడ్ ఉద్యోగులకు విద్యా సౌకర్యాలు కల్పించుట తురుపులను కొని అరుప్పుకోట్టైలో నవాలు చేశారు. ఓడిపోయారు. ఇప్పుడు వేయదలచిన పన్నులు గూడ బీదవారికి, మధ్యతరగతి వారికి కష్టములు తాయి రివిన్యూమంత్రి క్షామ సహాయకార్యక్రమములను పరిశీలించుటకు వచ్చినప్పుడు వివరంగా ఒక విజ్ఞప్తి ఇచ్చాం. దానిమీద వారు ఏమిచేశారో తెలియలేదు. వందిళ్లకండ ప్రాజెక్టు కావాలని ఆలాలగోపాలం కోరుతున్నారు. ఈ విషయమును రివిన్యూ మంత్రి కూడ అంగీకరించారు. పరిశీలన చేయిస్తామని చెప్పారు. కాని ఇక్కడికి వచ్చిన అనంతరం బుద్ధి మారినట్లు కనిపిస్తుంది పి. డబ్ల్యు డి. మంత్రి కర్నూలులో కృష్ణా పెన్నార ప్రాజెక్టు వస్తుందని చెప్పి మదరాసుకు వచ్చి అల్లా అనలేదని అన్నాడు. ఎప్పటికప్పుడు అవసరమైన మాటలుచెప్పి వాగ్దాన భంగాలు చేసే మంత్రులను మంత్రి వర్గమును విశ్వసించమని కోరుతున్నారు. ఎట్లా సాధ్యమౌతుంది. పోలీసులు కమ్యూనిస్టులను, ప్రజాస్వామిక వాదులను హింసించారు. ఆ దృక్పథములో మార్పు వున్నట్లు కనిపించదు. అందువలన రాజాజీ మంత్రివర్గమును బలపరచ లేను ప్రజలకష్టాలను తీర్చలేని ప్రభుత్వమును సమర్థించలేము" అని అన్నారు

శ్రీ సి. హెచ్. కన్నన్ తీర్మానమునకు వ్యతిరేకంగా మాట్లాడారు

శ్రీ ఆంధ్రసీపిఐ వ్యక్తిగత ప్రతిష్ఠ కాపాడుకోనేందుకు ఈ తీర్మానం తీసుకొని రాబడిందిగాని అరుప్పుకోట్ట ఎన్నికఫలితం ప్రజాస్వామ్య దృక్పథంతో తీసుకొని రాలేదన్నారు. వర్గ శేషాన్ని ఆధారం చేసుకొని ముఖ్యమంత్రి అరుప్పుకోట్టైలో అల్లా మాట్లాడారు. విఫలమయ్యారు. మళ్లా ఆ తంత్రమునే ఈ సభలో ఉపయోగిస్తున్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన మంత్రివర్గానికి, ఈ మంత్రివర్గానికి తేడావుందని చూపుటకు ఎంత ప్రయత్నించినా ఏమీ తేడాలేదు. (ప్రతిపక్షంనుండి హర్షధ్వనులు) పోలీసులు కాంగ్రెసు పెట్టుబడిదారీ విధానమునలనుగాని, కమ్యూనిస్టుపార్టీ పెట్టుబడి విధానమును గాని అంగీకరించలేదు. కనుక ఈ తీర్మానమును నిరాకరించుటకు ఎట్టి సంకోచము లేదనిఅన్నారు

మహమ్మద్ షఫీ ముస్లింలీగు ప్రతిపాదనను బలపర్చారు.

శ్రీ కె వి నాయకర్ (కె. యు. పి) నాకు ఒక్క మాణిక్యవేలు నాయకర్ గూర్చి తప్ప ఇతరులు గూర్చి తెలియదు ఈ మంత్రివర్గాన్ని కాంగ్రెసు మంత్రివర్గం అంటారు నాకు వ్యక్తులతో ఏమీ సంబంధంలేదు ఎవరిమీద ద్వేషంలేదు. విశ్వాసం ప్రకటించవలసిన అవసరం ఎందుకు వచ్చింది. అన్నమాట నిలుపుకో దలచిన రాజాజీ రాజీనామా ఇవ్వాలి కాని అది కాంగ్రెసువారి 'స్వభావం కాదు హిందూకోడ్ బిల్లుపోతే ప్రభుత్వం పోయినట్లేనని సెప్రూహా కాంగ్రెసులో అన్నారు. కాని విప్లవం మి. పోయింది కాని సెప్రూహా ప్రభుత్వం పోలేదు. గ్రూపుమతా తత్వాలవల్ల ఈ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రతిష్ఠ వసించి పోయింది. అవమానంపుట్టి అనేకమంది కాంగ్రెసును వదిలి బయటకు వచ్చారు. పూర్వచరిత్రను గమనించకుండా విశ్వాసం ప్రకటించ కోరటం ఆశ్చర్యంగ వుంది. మేము కంట్రోలు రద్దు చేయాలన్నాం కాని దాంతోపాటు ధర కూడా తగ్గాలని అన్నాం. ఒకవైపు వనమహోత్సవం జరపమంటూ వందలకొలది ఎకరాల అడవిని పూసు నిమిత్తం పార్టీవారికి దాఖలు చేశారు. గత కాంగ్రెసు ప్రభుత్వం విపరీతంగా అడవుల నువరికించారు. విశ్వాసం ప్రకటించే ముందు ఈ 2, 3 నెలల్లో ఏమి జరిగిందీ గాక పూర్వచరిత్రను పరిశీలించ వలసి వుంటుంది. మద్యనిషేధం విఫలమైంది దేశం శుద్ధనిషేధమునకు వ్యతిరేకముగ వుంది. చిన్న చిన్న చట్టములనుఉల్లంఘించటం ప్రజలలో ఎక్కువైంది. నేను చెప్పవచ్చేది ఏమిటంటే శాసనము ఎంత మంచిదైనా ప్రజలు ఆమోదంలేనిదే అమలుజరుగదు. అదీగాక అమలు జరిపేశక్తి ఈ ప్రభుత్వానికి లేదు. నీల్సన్ టాస్కు చూడాలి మా ఆహారధాన్యములపై పన్ను వలన ప్రజలు విసుగెత్తారు మంత్రులపై ప్రకాశంగారు చేసిన ఆరోపణలను విచారణచేయించిన కాంగ్రెసుకు ఈస్థితి వచ్చి వుండేదికాదు. నేనుకమ్యూనిస్టుకాదు. వారు పోలీసుల దౌర్జన్యం ఎక్కువగ వుందని ఆరోపిస్తున్నారు వారుతమకు శత్రువులని చెప్పి విచారణ ఏమీ లేకుండా వదిలేశారు.

ఎవరూ లేకపోయిన రాజ్యం జరుగుతుంది గాంధీ పోయినతరువాత దేశం నాశనంకాలేదు. చేతనైనట్లు పరిపాలించుకుంటున్నాం అల్లాగే ఈ రాష్ట్రానికి రాజగోపాలాచారి లేకపోయినా పరిపాలన జరుగుతుంది. అవకాశంఇస్తే మేముకూడ సత్పరిపాలన ఇచ్చి చూపిస్తాం అని అన్నారు.

అంతటితో స్పీకరు సభను మధ్యాహ్నము 2.45 గంటలవరకు వాయిదా వేశారు.

ఉక్కు పరిశ్రమ విస్తరణకు సహాయం

పార్లమెంటులో మంత్రి కృష్ణమాచారిగారి ప్రకటన

న్యూఢిల్లీ, జూన్ 30 ప్రస్తుతం దేశంలో వున్న ఉక్కు పరిశ్రమలకు ప్రభుత్వం చేయూత నీయదలచుకున్నట్లు పరిశ్రమల మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నేడు పార్లమెంటులో వ్యక్తం చేశారు అయితే ఈ సహాయం ఎట్లా జరిగేదీ మాత్రం ఆయన వ్యక్తం చెయ్యలేదు.

శ్రీ మునిస్వామి చేసిన ప్రశ్నకు బ్రాతిపూర్వకంగా సమాధానం ఇస్తూ దేశంలో ఒక కొత్త ఉక్కు కర్మాగారాన్ని ప్రభుత్వం నెలకొల్పతలపెడుతున్నదని, దీనికోసం పెట్టుబడి పెట్టవలసిందిగా అమెరికాను ఇండియా కోరి వుండలేదని ఆయన స్పష్టం చేసారు.

బొగ్గుగనుల్లో యంత్రసాధనాలు

బొగ్గుగనుల్లో యంత్రసాధనాలను అమర్చడాన్ని గూర్చి వర్కింగ్ పార్టీవారు చేసిన సిఫార్సులను భారత ప్రభుత్వం అమోదించింది. ఈ విషయాన్ని నేడు ఉత్పత్తి మంత్రి శ్రీ కె. సి. రెడ్డి నేడు పార్లమెంటులో ప్రశ్నోత్తరాల కాలంలో వ్యక్తం చేశారు.

బొగ్గుగనుల్లో ఉత్పత్తిని ఇనుమడింప చేయాలంటే ఇది ఒక్కటే మార్గంగా వారుభావిస్తున్నారు. ఇక యీ యంత్ర సాధనాలను అమర్చడంలో తొందరతనాన్ని ప్రదర్శించక, ఒక గనితర్వాత మరోగనిగా పనిజరిగించడం యోగ్యం అనుకూడా యీ పార్టీవారు సూచించారు.

ఈ సిఫార్సులను అంగీకరించి,భారత ప్రభుత్వం బొగ్గుబోర్డువారిని ప్రస్తుతం నిరుద్యోగసమస్య ఏర్పడకుండా ఎంకిపరకు యీ సాధనాలను గనుల్లో ఏర్పాటుచేయవచ్చో విచారించవలసిందిగా ఆదేశించడంగూడా జరిగింది. అంతేకాక, కొత్తగా బొగ్గుగనుల ప్రారంభించ దలచుకున్న వారికి అనుమతియిచ్చే టప్పుడు సాధ్యమైనంతవరకు యంత్రసాధనాలను ఉపయోగించాలన్నది ఒక షరతుగా గూడా విధించాలని నిశ్చయింపబడింది.

సోషలిస్టు ప్రజాపార్టీల కలయిక

ఢిల్లీలో సమావేశం

న్యూఢిల్లీ, జూన్ 29 ఇక్రేలకు నజార్ ప్రజాపార్టీని సోషలిస్టుపార్టీలో విలీనంచేసే విషయమై ప్రజాపార్టీ కేంద్ర కార్యవర్గం ఈవేళ యిక్కడ చర్చలు ప్రారంభించింది; నేటి సమావేశంలో ఈ విషయాన్ని గురించి అంతిమ నిర్ణయం ఏదీ జరగలేదనీ చర్చలు రేపుకూడా సాగుతాయనీ తెలుస్తున్నది.

రష్యాదరఖాస్తుల కొట్టివేత

కెయిరో, జూన్ 29 ఇక్రేలకు పోతూవుండగా పోర్ట్ సెయిడ్ లో నిర్బంధింపబడిన నౌకలోని పరుకు తాలూకు భీమాకంపెనీలకు గాను రష్యా పెట్టుకొన్న దరఖాస్తును అలెగ్జాండ్రియా న్యాయస్థానం కొట్టివేసింది.

హిందూకోడ్ బిల్లు పోయింది కాని నెహ్రూ ప్రభుత్వం పోలేదు. గ్రూపుమతా తత్వాలవల్ల ఈ రాష్ట్రంలో కాంగ్రెసు ప్రతిష్ఠ వసించి పోయింది. అవమానంపుట్టి అనేకమంది కాంగ్రెసును వదిలి బయటకు వచ్చారు. పూర్వచరిత్రను గమనించకుండా విశ్వాసం ప్రకటించ కోరటం ఆశ్చర్యంగ వుంది. మేము కంట్రోలు రద్దు చేయాలన్నాం కాని దాంతోపాటు ధర కూడా తగ్గాలని అన్నాం. ఒకవైపు వనమహోత్సవం జరపమంటూ వందలకొలది ఎకరాల అడవిని పూసు నిమిత్తం పార్టీవారికి దాఖలు చేశారు. గత కాంగ్రెసు ప్రభుత్వం విపరీతంగా అడవుల నువరికించారు. విశ్వాసం ప్రకటించే ముందు ఈ 2, 3 నెలల్లో ఏమి జరిగిందీ గాక పూర్వచరిత్రను పరిశీలించ వలసి వుంటుంది. మద్యనిషేధం విఫలమైంది దేశం శుద్ధనిషేధమునకు వ్యతిరేకముగ వుంది. చిన్న చిన్న చట్టములనుఉల్లంఘించటం ప్రజలలో ఎక్కువైంది. నేను చెప్పవచ్చేది ఏమిటంటే శాసనము ఎంత మంచిదైనా ప్రజలు ఆమోదంలేనిదే అమలుజరుగదు. అదీగాక అమలు జరిపేశక్తి ఈ ప్రభుత్వానికి లేదు. నీల్సన్ టాస్కు చూడాలి మా ఆహారధాన్యములపై పన్ను వలన ప్రజలు విసుగెత్తారు మంత్రులపై ప్రకాశంగారు చేసిన ఆరోపణలను విచారణచేయించిన కాంగ్రెసుకు ఈస్థితి వచ్చి వుండేదికాదు. నేనుకమ్యూనిస్టుకాదు. వారు పోలీసుల దౌర్జన్యం ఎక్కువగ వుందని ఆరోపిస్తున్నారు వారుతమకు శత్రువులని చెప్పి విచారణ ఏమీ లేకుండా వదిలేశారు.

ఎవరూ లేకపోయిన రాజ్యం జరుగుతుంది గాంధీ పోయినతరువాత దేశం నాశనంకాలేదు. చేతనైనట్లు పరిపాలించుకుంటున్నాం అల్లాగే ఈ రాష్ట్రానికి రాజగోపాలాచారి లేకపోయినా పరిపాలన జరుగుతుంది. అవకాశంఇస్తే మేముకూడ సత్పరిపాలన ఇచ్చి చూపిస్తాం అని అన్నారు.

అంతటితో స్పీకరు సభను మధ్యాహ్నము 2.45 గంటలవరకు వాయిదా వేశారు.

ఆహారధాన్యాలపై కంట్రోల్సు రద్దు

పార్లమెంట్‌లో విమర్శ

అధికోత్పత్తి సాధనకు సభ్యుల సూచనలు

న్యూఢిల్లీ, జూన్ 30: ఆహారధాన్యాలకంట్రోళ్లు వుండాలా, వద్దా అన్న విషయమై పార్లమెంటులో సభ్యులమధ్య అభిప్రాయాలు ఎంతభేదించివున్నదీ నేడు పార్లమెంటులో ఆహారశాఖ పద్దులనుగూర్చి జరిగిన చర్చలో వ్యక్తమైనది.

కంట్రోళ్ళ రద్దును సమర్థించిన వారిలో శ్రీ పురుషోత్తందాస్ టాండన్ గూడా ఒకరు. దేశంలో ప్రబలివున్న అవినితికి ఈ కంట్రోళ్లే మూలకారణం అని ఆయన తన ఉపన్యాసంలో స్పష్టం చేశారు.

పెజంట్సు, వర్కర్సుపార్టీ శ్రీ మోరే కంట్రోళ్ళు అంటూ లేకుండా ప్లానింగు ఎట్లా సాధ్యమౌతుందని ప్రశ్నించారు. ప్లానింగు ప్రాతిపదికను నిర్మించదలచుకున్న ఏ వ్యవస్థనన్నా నిర్మించదలచుకుంటే కంట్రోళ్ళు వుండి తీరవలసిందేనని శ్రీ మోరే వాదించారు.

సభ్యులలో చాలామంది జమీందారీలను త్వరగా రద్దు చేయవలసిన అవసరాన్ని గూర్చి ప్రసంగాలు చేశారు.

కేంద్ర ఆహారమంత్రి ఈ చర్చకు సమాధానం ఇస్తారు. ఆతర్వాత ఆరోగ్యశాఖ కాబినెట్ పద్దులు చర్చకు వస్తాయి. జూలై 3 వ తేదీ మధ్యాహ్నం 11 గంటలకు ప్లానింగు మీద చర్చ ప్రారంభమై, 12 గంటలకు ముగుస్తుంది. జూలై 8 వ తేదీనాడు ఆర్థికశాఖ పద్దులమీద చర్చ ప్రారంభం అవుతుంది.

ఆహార వ్యవసాయశాఖ పద్దులను, గూర్చిన చర్చ పార్లమెంటులో నేడు తిరిగి ప్రారంభమైంది. ప్రతిపక్షాలవారు ఆహారవిధానం, బంజరు నేలలవిషయాలు మొదలైన విషయాలనుగూర్చి చర్చనుకోరుతూ శనివారంనాడు కోతి తీర్మానాలను ప్రతిపాదించారు.

నేటి చర్చ శ్రీ పారంగధరదాస్ ఉపన్యాసంతో ప్రారంభమైంది. శ్రీ దాసు భూమిని సేద్యగాండ్రకు పంచివేయవలసిందని అప్పటికే పాలాల్లో పంట ఎక్కువకాలుతుందని ఈ ప్రసంగంలో సూచించారు. బీహారులో అధికాహారోత్పత్తి పేరుమీదుగా జరిగిన దురాగాత వ్యయాన్ని గూర్చి పరిశీలన జరిపించవలసిందిగా శ్రీ బజారసీ ప్రసాద్ బిహార్ ప్రభుత్వాన్ని అర్థించారు మద్రాసు రాష్ట్రంనుంచి ఎన్నికఅయి వచ్చిన కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ బుచ్చి కోటయ్యకూడా సేద్యగాండ్రకు తగినంత భూమి సమకూరేటట్లు, తగిన కూలీ గిట్టుబాటయ్యేటట్లు చూస్తే తప్ప ఆహారసమస్య పరిష్కారం కాదని చెప్పారు.

ఆహారసంబంధ సమస్యలను జాతీయ సమస్యలుగా భావించి పరిష్కరించడానికి పూనుకోవలసిందేగాని వాటిని పార్టీ సమస్యలక్రింద పరిగణించడం తగదన్న అభిప్రాయాన్ని శ్రీ టి. ఎన్. సింగ్ వెల్లడించారు. ఏయే నేలల్లో మూడు, బార్లు పంటలను పండించడం సాధ్యమో అట్టి నేలల్లో త్వరగా కాపుకువచ్చే పంటలు వేయడం మంచిదనిగూడా ఈయన సూచించారు. కంట్రోళ్లు వుండవలసిన అవసరాన్ని గూర్చిగూడా సింగ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

జమీందారీలను పూర్తిగా రద్దుచేసి, రైతులకు పనిముట్లు సరఫరాచేస్తే, ఆహారసమస్య సవ్యంగా పరిష్కారం కాగలదని శ్రీ జనార్దనరెడ్డి పేర్కొన్నారు. కంట్రోళ్లు తొలగించడం గూడా మంచిదేనని ఈయనఅన్నారు.

డబ్బుల పంటలధరలకు, తిండి పంటల ధరలకువున్న వ్యత్యాసాన్ని భోక్తృజనసామాన్యం దృష్టిలో వుంచుకొని రైతుకు లాభం జరిగేటట్లు చూడవలసిందని శ్రీ సోమన్న సూచించారు. పెంజట్సు, వర్కర్సు పార్టీ తాలూకు శ్రీ ఎస్. ఎన్. మోరే జమీందారీలను రద్దు చేసి, భూమిని రైతులకు పంచవలసిందని ఉపన్యసించారు ఇదిగనుక జరక్కప